www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 మంగళవారం

# వెలుతురు

రంగారెడ్డి। 27, ఫిబ్రవరి 2024

తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 279, పేజీలు: 12, వెల: రూ.5/-




# పదేళ్లలో వందేళ్ల విధ్వంసం

- అభివృద్ధి పేరుతో అప్పుల ఊబిలోకి రాష్ట్రం
- కుంగిపోయిన మేడిగడ్డను ఎలా బాగుచేయాలో చెప్పరు
- బిజెపి, బిఆర్ఎస్ నేతలది కాంగ్రెస్‌ను తిట్టడమే ఎజెండా
- రాష్ట్ర అభివృద్ధిలో ఈ రెండు పార్టీలది ఒకటే బాట
- మోడీనే మరోమారు ఎందుకు ఎన్నుకోవాలో చెప్పాలి
- సింగరేణి కార్మికులకు కోటిబీమా పథకం ప్రారంభించిన సిఎం రేవంత్

2లో..

## నేటి ప్రియాంక పర్యటన రద్దు

- రెండు పతకాలు సిఎం చేతులమాదుగా ప్రారంభం

హైదరాబాద్,ఫిబ్రవరి26(వెలుతురు): తెలంగాణలో ప్రియాంక గాంధీ పర్యటన రద్దయింది. రాష్ట్రానికి మంగళవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ రావాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం చేవెళ్లలో బహిరంగ సభ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేశారు. మొదట ప్రియాంక గాంధీ చేతుల మీదుగా.... చేవెళ్ల గడ్డ వివరాలు 2లో...




### నేడు గృహజ్యోతి, మహాలక్ష్మి

# పథకాలకు శ్రీకారం...

## నేటి నుంచే మరో రెండు పథకాలు ప్రారంభం

- మొత్తం బిల్లు వినియోగదారుడు కట్టాలి
- బ్యాంకు ఖాతాలో జమ చేయనున్న సర్కారు
- 200 లోపు యూనిట్లన్నింటికీ జీరో బిల్

హైదరాబాద్,ఫిబ్రవరి26(వెలుతురు): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నేటి నుంచి మరో రెండు గ్యారెంటీలను ప్రారంభించనుంది. ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ ఈ రెండు పథకాలను ప్రారంభించనున్నారు. ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ఆమె పతకాలను ప్రారంభిస్తారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల్లో ఒకటైన గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. చేవెళ్లలో సబ్సిడీ సిలిండర్‌తోపాటు గృహావసరాలకు 200 యూనిట్లలోపు విద్యుత్‌ను ఉచితంగా అందించే గృహలక్ష్మి పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి త్వరలో ప్రారంభించనున్నారు. వీటికి సంబంధించిన లబ్దిదారుల ఎంపిక కొనసాగుతున్నది. ఈ పథకాల విధి విధానాలపై ప్రజల్లో గందరగోళం ఉంది. ఎవరికి వర్తింప జేస్తారు..? రూ. 500 కే సిలిండర్ ఎలా ఇస్తారు..? అమలు ఎలా అన్న సందేహాలు వెంటాడుతున్నాయి. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఎలా అమలు చేస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ఆధార్ కార్డు, సర్వీస్ నంబర్, రేషన్ కార్డు వివరాల ఆధారంగా వర్తింపజేస్తారనే చర్చ కూడా జోరుగా సాగుతోంది. దీనిపై సర్కారు క్లారిటీ ఇవ్వనుందని తెలుస్తోంది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రభుత్వం రేపటి నుంచి అమలు చేయనున్న మరో పథకం 200 యూనిట్లలో లోపు వివరాలు 2లో...

### మార్చి 31లోగా

## దరఖాస్తుల క్లీయర్

- ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- క్రమబద్దీకరణకు అనుమతించిన సిఎం రేవంత్
- దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టుల్లో ఉన్నవాటికి నో

హైదరాబాద్,ఫిబ్రవరి26(వెలుతురు): ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వివరాలు 2లో...




### బిఆర్ఎస్ గెలిచినా..

## ఓడినా నష్టం లేదు

- దేశ హితం కోసం మోడీని గెలిపించండి
- విజయ సంకల్పయాత్రలో కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి26(వెలుతురు): బిఆర్ఎస్ ఒక్క ఎంపి సీటు గెల్చినా లాభం లేదని, ఓడినా నష్టం లేదని నరేంద్రమోదీని మూడోసారి ప్రధాని పీఠంపై కూర్చోబెట్టుకోవాల్సిన ఆవశ్యకత ప్రజలపై ఉందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ఎన్నికలు దేశ భవిష్యత్‌కు సంబంధించినవని అననారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా సనత్‌నగర్ నియోజక వర్గంలోని పద్మారావు నగర్, బైబిల్ హౌస్, మహంకాళి స్ట్రీట్, మోండా మార్కెట్, బేగంపేట్ ప్రాంతాల్లో రోడ్ షో నిర్వహించారు. అవినీతి రహిత పరిపాలన సాగిస్తూ దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిన గొప్ప నాయకుడిగా మోదీ నిలిచారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తూ జాతి గౌరవాన్ని పెంపొందించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భారాసకు ఓటు వేయడం వల్ల ఒరిగేదేమీ ఉండదు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయ డంలో చిత్తశుద్ధి లోపించింది. జాతీయ రహదారుల విస్తరణ, రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ, విమానాశ్రయాల పెంపు, పేదలందరికీ నాణ్యమైన బియ్యం, కరోనా వ్యాక్సిన్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు మోదీ హయాంలో అమలయ్యాయి. దాంతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు' అని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.



# 28 నుంచి ఇంటర్ పరీక్షలు

- ఉదయం 9నుంచి 12 గంటల వరకు పరీక్షలు
- పూర్తి ఏర్పాట్లు చేశామన్న బోర్డు కార్యదర్శి శృతి ఓజా

హైదరాబాద్,ఫిబ్రవరి26(వెలుతురు): ఇంటర్ పరీక్షల సందడి మొదలు కానుంది. ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ ఎగ్జామ్స్ జరుగనున్నాయి. ప్రశాంతంగా పరీక్షల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నామని ఇంటర్ బోర్డ్ సెక్రటరీ శృతి ఓజా తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 1521 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 9, 80, 978 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారని చెప్పారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ 4,78, 718 మంది, ఇంటర్ సెకండ్ ఇయర్ స్టూడెంట్స్ 5,02, 260 మంది విద్యార్థులు పరీక్ష రాస్తారన్నారు. పూర్తి స్థాయిలో స్టూడెంట్ ఫ్రెండ్లీగా ఏర్పాట్లు జరిగాయాన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు ఇది కేవలం వివరాలు 2లో...




### రైల్వేల అభివృద్ధితో

## ప్రజల ఉన్నతి

- దేశవ్యాప్తంగా రైల్వేల ఆధునీకరణకు ప్రధాని మోడీ శ్రీకారం
- హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్, డిప్యూటి సిఎం

హైదరాబాద్/న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(వెలుతురు): రైల్వేను అభివృద్ధి చేస్తే.. అది ప్రజల ఉన్నతికి దోహద పడుతుందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 'అమృత్ భారత్ స్టేషన్' పథకం కింద రైల్వేస్టేషన్ల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో 15 రైల్వే స్టేషన్లను రూ.230 కోట్లతో వివరాలు 2లో...

## రైతుబంధు పేరుతో మోసం


- 20మంది రైతులు మరణించినట్లు నకిలీ పత్రాల సృష్టి
- దాదాపు 2కోట్లు కొట్టేసిన వ్యవసాయాధికారి
- ఎల్ఐసి ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు
- ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సైబరాబాద్ సిపి వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి26(వెలుతురు): గొర్రెల పంపిణీ స్కామ్ మరువక ముందే రాష్ట్రంలో మరో కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రైతుబంధు, రైతుబీమా డబ్బులు వివరాలు 2లో...









### జ్ఞానవాపి సెల్లారులో

# పూజలు

- కిందికోర్టు తీర్పును సమర్థించిన అలహాబాద్ హైకోర్టు

అలహాబాద్,ఫిబ్రవరి26(వెలుతురు): వారణాసి జ్ఞానవాపి మసీదు కేసులో వారణాసి జిల్లా న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సోమవారం అలహాబాద్ హైకోర్టు సమర్థించింది. ఈ ప్రార్థనా మందిరం సెల్లార్లో పూజలు చేసుకునేందుకు హిందువులను అనుమతించేలా దిగువ న్యాయస్థానం ఇచ్చిన వివరాలు 2లో...



### అంతర్జాతీయ ఎగుమతుల

# హబ్‌గా భారత్

- టెక్స్‌టైల్ రంగంలో భారీగా విదేశీ పెట్టుబడులు
- భారత్ టెక్స్ 2024ను ప్రారంభించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(వెలుతురు): భారత్‌ను అంతర్జాతీయ ఎగుమతుల హబ్‌గా మారుస్తామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సోమవారం ఢిల్లీలోని భారత్ మంటపంలో భారత్ టెక్స్ 2024ను ప్రారంభిస్తూ ప్రధాని మాట్లాడారు. వివరాలు 2లో...



# మృతుని కుటుంబానికి పరామర్శ

## ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి

**వెలుతురు న్యూస్: రామన్నపేట యాదాద్రి జిల్లా:**
రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ఆవనగంటి పిచ్చయ్య నిన్న సాయంత్రం అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని వెల్లంకి గ్రామ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి పరామర్శించి, 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తిమ్మాపురం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వారి కుటుంబానికి ఎల్లపుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెల్లంకి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దులు, కార్యదర్శి నిమ్మల మధు కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచబోయిన పరమెష్,గుంటోజు మధు చారి, ఆవనగంటి ప్రవీణ్,సాగర్ల సైదులు, ఆవనగంటి హరీష్ మరియు తదితరులు పాల్గన్నారు.

# పేరుకే గదులు.. ఉపయోగం లేని ఉపాధి హామీ నిధులు..

## జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో మరుగుదొడ్ల నిరుపయోగం..

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోనీ జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో గత కొన్ని ఏళ్ల క్రితం ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన నాలుగు మరుగుదొడ్ల గదులు నిరుపయోగంగా మారాయి. కట్టిన గదులన్ని





నిర్వహణ లేక పోవడం వలన గందరగోళంగా తయారైనయి.
పాఠశాల విద్యార్థులు ఉపయోగించుకోలేక పోతున్నరు. వీటిపై అధికారులు దృష్టి సారించాలి. ఉపయోగంలోకి తీసుకువచ్చి వాటిని పరిశుభ్రత నిర్వహణ చేస్తే విద్యార్థులకు ఉపయోగ పడుతుంది అని విద్యార్థులు ఆశిస్తున్నారు.

## వెలుతురు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన

# ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
నారాయణపూర్ మండల కేంద్రంలో స్థానిక చౌరస్తాలో వెలుతురు దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, జక్కిడి బాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నయీమ్ షరీఫ్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, ఉప్పల కృష్ణ, బాలు నాయక్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన కాంగ్రెస్ నేత పురుమల్ల శ్రీనివాస్

## నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించిన పురమల్ల.

## త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సీఎం.

**కరీంనగర్, వెలుతురు, ఫిబ్రవరి 26:** అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ సోమవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి, నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై రేవంత్ రెడ్డి తో చర్చించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరించబడతాయని హామీ ఇవ్వడం జరిగిందని పురమళ్ళ తెలిపారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంచి రోజులు రానున్నాయని అభ్యర్థి ఎవరైనా కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ అధిష్టానం సముచిత స్థానం కల్పిస్తుందని భరోసా ఇవ్వడం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపినట్లుగా పురుమల్ల శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పురుమల్ల శ్రీనివాస్ తో పాటు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కే. సిరాజ్ హుస్సేన్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.






# ఎం. పి .డి. ఓ ఆఫీసులో అధికారులతో సమావేశం

## ధర్మారెడ్డి పిల్లాయిపల్లి కాల్వ పనులు వేగవంతం చేస్తాం: ఎమ్మెల్యే వీరేశం

**వెలుతురు న్యూస్: రామన్నపేట యాదాద్రి జిల్లా**
రామన్నపేట మండల MPDO ఆఫీసులో పిల్లాయిపల్లి, ధర్మరెడ్డి కాలువ పనుల గురించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014 సంవత్సరంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిధులు విడుదల చేశాము
.ధర్మరెడ్డి, పిల్లాయిపల్లికు పనులు వేగవంతం చేస్తాం. అక్కడక్కడ కాలువ నిర్మాణంకు భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తాం.కాలువ నిర్మాణంకు అందరు సహకరించాలని కోరారు సంవత్సరం లోపు పూర్తి చేసుకుందాం ఆయ గ్రామాల్ల ర్కెతులు నుండి పలు భిన్న అభిప్రాయాలు సేకరించారు.సేకరణ చేసిన అభిప్రాయాలను గౌరవ నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు వద్దకు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతి నిధులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరాలి

## తూప్రాన్ శ్రీ చైతన్య పాఠశాలలో వార్షిక దినోత్సవ వేడుకలు

**మేడ్చల్ వెలుతురు తూప్రాన్, ఫిబ్రవరి, 26:**
విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాన్ని చేరాలంటే ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని సైబరాబాద్ పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం మేడ్చల్ లోని అనసూయ గార్డెన్స్ లో జరిగిన తూప్రాన్ బ్రాంచ్ విద్యార్థుల వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అనే విధంగా ప్రతి విద్యార్థి కృషి చేయాలి అని సూచించారు. అనంతరం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పై శ్రద్ధ వహించి ఏకాగ్రతతో మనసు పెట్టీ ర్యాంక్ లు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం మేడ్చల్ ఎస్.ఐ మురళీధర్ మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో నిష్ణాతులు గా ఉండి ఉత్తమ పలితాలు సాధిస్తూ పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చారని అన్నారు.విద్యార్థులు ఉన్నత ఆశయ సాధనకు కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి ఏ జీ ఎం రమణా రావు, శైలేంద్ర, బి.వెంకటేశ్వర్లు, జోనల్ డీన్ జైపాల్ రెడ్డి, సీతారాం రెడ్డి, డి ఐ లు,









వివిధ పాఠశాలల ప్రిన్స్ పాల్స్, డీన్ లు, సి - ఇంఛార్జి అశోక్, విద్యార్థులు, తల్లి దండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చేవెళ్లలో సీఎం సభ స్థలిని పరిశీలించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి

**చేవెళ్ల (వెలుతురు న్యూస్ ):**
చేవెళ్ల మండల కేంద్రంలో మంగళవారం జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభ ప్రాంగణంలో ఏర్పాట్లను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. సోమవారం ఫరా ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో స్థానిక నాయకులతో కలిసి ఆయన సమీక్షించారు. మంగళవారం సాయంత్రం 4గంటలకు సీఎం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్ ప్రారంభించనున్నారని మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో శంకర్పల్లి మండల సొసైటీ డైరెక్టర్ కాడిగళ్ల రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

# టీఎఫ్ డబ్ల్యూజే-2024 డైరీని ఆవిష్కరించిన భూక్య హరిరామ్

## హరిరామ్‌కు కృతజ్ఞతలు తెలిపిన టీఎఫ్ డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సగరపు ప్రసాద్

**వెలుతురు హైదరాబాద్, ఫిబ్రవరి 26:** తెలంగాణ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్ట్(టీఎఫ్ డబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర డైరీని కాళేశ్వరం ప్రాజెక్ట్



మేనేజింగ్ డైరెక్టర్ భూక్య హరిరామ్ ఎర్రమంజిల్ తన కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరిరామ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న సగరపు ప్రసాద్ కృషి అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా హరీ రామ్ కు సగరపు ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.



# సంపాదకీయం..

## ఉద్యోగాల పేరుతో పాలకుల వంచన!

ప్రజలను మోసం అధికారం వెలగబెట్టడంలో అందరూ అందదే. ఒకిరిని మించి ఒకరు హామీలు గుప్పించి మోసాలకు పాల్పడుతున్నారు. రాజకీయాల్లో అధికారం కోసం,పదవులు కోసం ఎంతకైనా తెగిస్తారని మన పాలకులు రుజువు చేస్తున్నారు. కేంద్రంలోని మోడీ మొదలు రాష్ట్రాల్లో అధికారం వెలగబెడుతున్న సిఎంలు కూడా ఇందుకు అతీతం కాదు. తెలంగాణలో అడ్డంగా,నిలువుగా కెసిఆర్ నిరుద్యోగులను మోసం చేశారు. లక్షా40వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. పేపర్ లీకేజీలతో ఉద్యోగాలే భర్తీ చేయకున్నా అంతకు ముందు ఉద్యోగాలు భర్తీ చేశామని కుటుంబమంతా బుకాయించింది. బాకా పత్రికలు నిజమేనని రాశాయి. అడ్డంగా దోచుకుని రాజకీయంగా అధికారం కోల్పోవడంతో ఇప్పుడు తట్టుకోలేకపోతున్నది. కొత్తగా వచ్చిన ప్రభుత్వం అవినీతిపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని దుస్థితిలో ఎదురుదాడికి దిగుతోంది. ఇకపోతే ఎపిలో కూడా జగన్ ప్రభుత్వం నిరుద్యోగులను, ఉద్యోగులను కూడా మోసం చేసింది. మొన్నటికి మొన్న డిఎస్సీ ప్రకటించి..అదికూడా అందని ద్రాక్షగా చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే పాలకులు అనేక విధాలుగా మోసాలకు పాల్పడుతున్నారు. ప్రజలను మోసం చేయడం, వంచించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. నిజానికి మంచిపనులు చేసివుంటే ప్రజలు నేరుగా ఓటేస్తారు. ఇదే ప్రభుత్వం కావాలని కోరుకుంటారు. కానీ అధికారం, అరాచకం,రాజకీయం, బంధుప్రీతి, అవినీతి కలగవడం వల్ల ప్రజల సంక్షేమం కనిపించడం లేదు. లక్ష్యం లేని పాలన సాగిస్తున్నారు. ఇందుకు ఎవరు కూడా అతీతులు కాదు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ ఏలుబడిలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోంది. ఉపాధది కరువయ్యింది. బతకడమెలా అన్న ఆందోళన కలుగుతోంది. ధరలు దాడి చేస్తున్నాయి. ఇటీవల వెలువడ్డ లక్నో ఐఐఎం నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. జాతీయ శాంపిల్ సర్వే, ఉద్యోగ నిరుద్యోగ సర్వే, పీరియాడిక్ లేబర్ నివేదికల గణాంకాలను మధించి, ఉద్యోగ కల్పనలో మోడీ ప్రభుత్వం చేతులెత్తేసిన వైనాన్ని ఈ పరిశోధన తేటతెల్లం చేసింది. దేశంలో ప్రతిఏటా పట్టభద్రులు పెరుగుతున్నా అందుకు తగ్గట్టు ఉద్యోగ కల్పన జరగలేదని, పైగా అది నానాటికీ తీసికట్టుగా తయారవుతుందని ఈ నివేదిక పేర్కొంది. ఈ తాజా అధ్యయనం ఒక్కటే కాదు; గత కొన్నేళ్లుగా దేశంలో ఏ గణాంక సంస్థ సర్వే చూసినా పాలకుల 'అభివృద్ధి' కబుర్లలోని డొల్లతనం బట్టబయలు అవుతుంది. ఉద్యోగం అంటే ఒక కుటుంబానికి శాశ్వతమైన భరోసా. పౌరుల, తద్వారా దేశం స్థిరమైన భవిష్యత్తుకు బాసట. కానీ, ఉదార ఆర్థిక విధానాలు ముమ్మరంగా అమలవ్వటం మొదలయ్యాక ఈ నమ్మకానికి గండి పడిందిచేకూరుస్తూ కోట్లాది మంది సామాన్యులూ అరకొర వేతనాలతో, భద్రత లేని కొలువులతో దినదిన గండంగా బతుకునీడ్చే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వరంగంలోనూ, ప్రయివేటురంగంలోనూ తీవ్రమైన ఉద్యోగ అభద్రత నెలకొంది. పాలకులు పెద్ద పెద్ద కార్పొరేట్ల కంపెనీలకు వేల కోట్ల రాయితీలను కట్టబెట్టి, స్థానికంగా ఎక్కువ ఉపాధిని కల్పించే చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఎండగట్టారు. పేరుకు మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా అంటూ అట్టహాసం చేసినప్పటికీ- గత నలభై ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా నిరుద్యోగం పెరిగింది. 20-34 ఏళ్ల వయసు గల యువతలో నిరుద్యోగిత పెరగటంపై నెల క్రితం వెల్లడైన సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సిఎంఐఇ నివేదిక కూడా ఆందోళన వ్యక్తం చేసింది. 2019తో పోలిస్తే మన జిడిపి 2023 నాటికి 16 శాతం పెరిగింది. కానీ, ఆ మేరకు ఉద్యోగ కల్పన పెరగలేదు. సంపద కొంతమంది దగ్గరే పోగు పడుతూ ఉండడం వల్ల, అన్ని రంగాల్లోనూ గుత్తాధిపత్యం చోటు చేసుకుంటూ ఉండడం వల్లా- దేశం ఎదుర్కొంటున్న వైపరీత్యం ఇది. ఒకపక్క ఆర్థిక వృద్ధి కనపడుతున్నా, మరోపక్క అది ఉద్యోగ సృష్టికి దోహదపడకపోవడం ఈ ఉదార ఆర్థిక విధానాల తాత్పర్యం. ఉద్యోగ కల్పన పేరుతో బడా పెట్టుబడిదారులకు బిజెపి ప్రభుత్వం అనేక రాయితీలూ, ప్రోత్సాహకాలూ కల్పిస్తోంది. కానీ, ఆ మేరకు వారు ఉపాధి అవకాశాలను సృష్టించటం లేదు. ప్రభుత్వం వివిధ రంగాల్లో ఖాళీగా ఉన్న లక్షలాది పోస్టులను భర్తీ చేయాల్సి ఉండగా, ఆ పనికి ఎప్పుడో తిలోదకాలు ఇచ్చేసింది. పైగా వేలాదిమందికి ఉద్యోగ భద్రతను కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను నీరుగార్చటం, కార్పొరేట్లకు కట్టబెట్టటం వంటి దుర్మార్గ చర్యలకు పాల్పడుతోంది. ఉన్న ఉద్యోగాలకు దారుణంగా కోత పెడుతోంది. ఈ వాస్తవాలను ప్రజలూ, నిరుద్యోగ యువతీ యువకులూ గ్రహించి ఇప్పుడు ఓటేయాల్సి ఉంది. ఎన్నికల వేళ మరోమారు దగా చేయడానికి వస్తున్న అధికారంల వెలగబెడుతున్న పార్టీలను, గతంలో వెలగబెట్టిన పార్టీలను నిఅదీయాలి. లేకుంటే మోసం పోవం ఖాయం.

దేశంలో 1987 నుంచి 2005 వరకూ ఎంతోకొంత ఉద్యోగ కల్పన ఉండేది. ఆ తరువాత తిరోగమనం మొదలైందని ఈ నివేదిక పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం 2021 నాటికి దేశంలో 55.61 కోట్ల మంది ఉద్యోగులు ఉండగా, అందులో 30 కోట్ల 52 లక్షల మంది అంటే 54.9 శాతానికి పైగా తమకు తాము సొంతంగా బతుకు తెరువు వెతుక్కున్న వారే! వ్యాపారం చేస్తున్నవారు, చిన్నదో పెద్దదో స్వయం ఉపాధి ఉన్నవారూ ఈ ఉద్యోగ లెక్కల్లో ఉన్నారు. మిగతా వారిలో 12. 67 కోట్లమంది అంటే 22.8 శాతం మంది మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులు. మిగతా 12.5 కోట్ల మందీ 22.3 శాతం ఏ భద్రతా లేని క్యాజువల్ ఉద్యోగులు! ప్రజలకు స్థిరమైన ఉద్యోగ ఉపాధులు సమకూరినప్పుడే కొనుగోలు శక్తి పెరుగుతుంది. కానీ, మోడీ ప్రభుత్వం ఆ దిశగా ఒక్క అడుగూ వేయకుండానే యువతను వంచిస్తోంది. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు చైతన్యం కావాలి.

## మాయల అద్దం

సంజీవపురం అనే ఒక చిన్న గ్రామం ఉంది. ఆ గ్రామంలో ఒక చిన్న ఇల్లు ఉంది. అందులో భార్యాభర్తలు సంతోషంగా, అన్యోన్యంగా జీవిస్తున్నారు. వారికి కొద్దిరోజుల తర్వాత ఇద్దరు కవల అమ్మాయిలు పుట్టారు. పెద్ద అమ్మాయికి ఇందు, చిన్న అమ్మాయికి బిందు అని పేర్లు పెట్టారు. ఇందుకు కాలు,చేతు కొంచెం వంకరగా ఉంది.కొద్దిగా నల్లగా ఉంటుంది.కానీ చాలా మంచిది. బిందుకి తెల్లగా, అందంగా ఉన్నానని పొగరు ఎక్కువ.ఆమె జుట్టు చాలా నల్లగా మరియు పొడవుగా ఉంటుంది ఆమెను అందరూ నువ్వు చాలా అందంగా ఉన్నావు అని అందరూ పొగిడేవారు.

వాళ్లు పెరిగి పెద్దయ్యారు. బడిలో కూడా అందరూ బిందుతోనే ఉండేవారు.ఇందు మాత్రం ఒంటరిగా ఉండేది.నువ్వు ఏది ఆడలేవు,అందవిహీనంగా ఉన్నావని అందరూ వెక్కిరించారు .అప్పుడు తనకు చాలా బాధనిపించింది. తను బాధపడుతూ ఏడ్చుకుంటూ అడవి వైపు వెళు తుంది. తనలో తాను మాట్లాడుకుంటూ వెళ్తుంది. దేవుడు నన్ను ఇలా ఎందుకు పుట్టించాడు. అది నా తప్పా? దేవుడి తప్పా? దేవుడా నన్నే ఎందుకు ఇలా పుట్టించావు? అని చాలా బాధపడింది. తాను వెళ్తుండగా ఒక్క గుహలో శబ్దం వినిపించింది. ఆ గుహలో ఒక మాయల అద్దం ఉంది. అది మంచి వారికి మంచి చేస్తుంది. ఇందు ఆ గుహలోకి వెళ్లి చూసింది.తనకు ఒక అద్దం కనిపించింది.

అప్పుడు ఆ మాయల అద్దం ఇందు ఎందుకు ఏడుస్తున్నావు ?అని అడిగింది. తాను జరిగింది అంతా చెప్పింది. ఆ అద్దం ఇంతదానికే ఏడుస్తున్నావా ఏడవకు అని చెప్పింది. చెప్పి ఒకసారి నా అద్దంలో చూసుకో అని అన్నది.

ఇందు అద్దంలో చూసింది. అప్పుడు ఇందు నల్లటి జుట్టుతో చాలా అందంగా తయారయింది. అప్పుడు తాను తన ముఖాన్ని అద్దంలో చూసుకుంటూ చాలా సంతోషపడింది. తాను తన చెల్లి కంటే అందంగా మారింది. ఇంటికి వెళ్లే వరకు అందరూ ఇందును చూసి ఆశ్చర్యపోయారు. అందరూ పొగిడారు ఆమెతోనే ఉంటున్నారు. ఇందును పొగిడితే బిందుకు అసూయ వేసింది.

ఇందు అలా మారడానికి కారణం తెలుసుకొంది. నేను దానికంటే అందంగా కావాలనుకుంది.అందవిహీనంగా తయారయ్యి నటనతోనే ఏడ్చుకుంటూ ఆ అద్దం దగ్గరకు వెళ్ళింది. ఆ అద్దం ఏమైంది బిందు అని అడిగింది. అప్పుడు విషయమంతా చెప్పింది. ఆ మాయల అద్దం మంచివారికి మాత్రమే మంచి చేస్తుంది. బిందుని అద్దంలో చూసుకోమంది. చూశాక బిందు చాలా అందవిహీనంగా తయారయింది. తాను నేను అందంగా ఉన్నానని అనుకొని ఇంటికి వెళ్ళింది.వెళ్ళగానే తనని చూసి అందరూ ఆశ్చర్యపోయారు. బిందుని చూసి ఎవరు తప్పు చేయవద్దని అనుకున్నారు.

**నీతి:** మనం ఏ మనిషిలోనైనా అందం రంగు చూడకూడదు.
మనిషి అందం కన్నా గుణం మిన్న.



- ఇ.శ్రీజ,
10వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లెల్ల,
మండలం :తంగళ్ళపల్లి, జిల్లా :రాజన్న సిరిసిల్ల,
చరవాణి నెం.9441971330.

### జర్నలిస్టుల పేరు వింటేనే ఎగిరిపడే కేటీఆర్... జర్నలిస్టు ఇంటికి వెళ్లి

# పరామర్శించడం వెనుక ఆంతర్యం ఏంటి..?

**కేటీఆర్ జర్నలిస్టుల గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది.**

**కేటీఆర్ జర్నలిజం గురించి మాట్లాడుతుంటే జర్నలిజమే సిగ్గుతో తలవంచుకుంటుంది?**

కేటీఆర్ గత ప్రభుత్వంలో జరిగిన జర్నలిస్టుల దాడులు సంఖ్య ఎంత జర్నలిస్టుల గురించి మాట్లాడే హక్కు మీకుందా..

కేటీఆర్ మీ అధినేత కేసిఆర్ అయినా మీ నాన్న జర్నలిజాన్ని లైవ్లో తిట్టినప్పుడు మీ తల ఎక్కడ పెట్టుకున్నావ్...

జర్నలిజంపై స్వార్థపు రాజకీయ నాయకులు ఉన్నంతకాలం నీలాంటి నాయకుల అవకాశవాదులుగా వాడుతూనే ఉన్నారు జర్నలిస్టులని గత ప్రభుత్వంలో జరిగిన జర్నలిస్టుల దాడులను శంకర్ జర్నలిస్టుపై చూపిన ప్రేమను ప్రతి జర్నలిస్టుపై చూపించాలి..

మీ ప్రభుత్వంలో జరిగిన జర్నలిస్టుపై జరిగిన దాడులు కేసులు మీరు స్వయంగా పోలీస్ స్టేషన్లకు వెళ్లి మీరు చెప్పిన మీరు చెప్పే సెక్షన్లను పెట్టించి ఆ కేసులు అన్నిటిని కోర్టులో వేయవలసిందిగా కోరుతున్నాం..

జర్నలిజంపై మీ ప్రభుత్వం చేసిన అరాచకాలను తిప్పికొట్టే విధంగా గతంలో ఉన్న ఎమ్మెల్యేలపై మంత్రులపై కేసులు పెట్టండి కేటీఆర్..

మీరు ఈ రకంగా చేస్తే జర్నలిస్టు సంఘాలన్నీ మీ వెంట ఉంటాయి..

నాల్గవ పిల్లరైన జర్నలిజాన్ని కాల కిందేసి తొక్కలని చూసిన మీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుపై కత్తి పెట్టిన మీ ప్రభుత్వంలి

కేటీఆర్ తీన్మార్ మల్లన్న పై దాడులు చేయించినప్పుడు పోలీసు వ్యవస్థను పోలీసులను క్యూ న్యూస్ ఆఫీస్కు లైవ్ లో నోటీసులు ఇచ్చినప్పుడు ఎక్కడున్నారు కేటీఆర్..

ముసలి కన్నీరు కారుస్తూ జర్నలిజం విలువల గురించి మీరు మాట్లాడటం తగదు..

ప్రశ్నించే గొంతులు ప్రజాస్వామ్యాలు ఇప్పుడు గుర్తుకొచ్చాయాలి

పదేళ్లుగా గుర్తుకు రాని ప్రశ్నించే గొంతుకలు మీ గొంతుతో వింటే జర్నలిజం గొంతు మూగబోతుంది..

తొలివెలుగు రఘు నీవు పోలీసులతో కిడ్నాప్ చేయించి నప్పుడు మీ గొంతు ఎక్కడ పోయింది..

గత ప్రభుత్వంలో సీనియర్ జర్నలిస్టులైన రవి ప్రకాష్ అన్నం చిన్ని ఇలా చెప్పుకుంటూ పోతే జర్నలిస్టులపై మీరు చేసిన దాడులు అన్నీ ఇన్ని కావు కేటీఆర్..

జర్నలిస్టులను పట్టపగలే దాడులు చేసిన మీ ప్రభుత్వ నాయకులు ఎమ్మెల్యేలు మంత్రులు, సిగ్గుతో తలవంచుకోవాలి..

దొంగ కేసులు అంటూ కేటీఆర్ మరి మీ హయాంలో జర్నలిస్టులపై ఎన్ని దొంగ కేసులు పెట్టారు.

లేదంటే కేటీఆర్ మీ ప్రభుత్వంలో జరిగిన ఇసుక దందాలను రాసిన జర్నలిస్టులపై మోపిన కేసులు మీకు తెలీదా

పోలీసులను తొత్తులుగా ఉపయోగించిన మీరు పోలీసుల విలువల గురించి మాట్లాడుతుంటే పోలీస్ వ్యవస్థ కన్నీరు మున్నీ రై ఏడుస్తుంది.

గతంలో మీ కారు ఆపారని ఓ కానిస్టేబుల్ని వేల మందిలో" ఏ లం... కొడుకు" అన్న నీ నోరు పోలీసుల విలువల గురించి మాట్లాడుతుంది.

గత ప్రభుత్వ ఎమ్మెల్యే మహబూబ్నగర్లో మీ శైలిని చూసి " ఏ లం... కొడుకు అన్న పోలీసును ఆ ఎమ్మెల్యే పై కేసు పెట్టండి.

జర్నలిస్టులపై జరిగిన హత్యాయత్నాలు మీకు తెలియనివా..?

ఇప్పుడు జర్నలిజాన్ని సమర్థిస్తూ విలువల గురించి మాట్లాడుతూ ముక్కున వేలు వేసుకునే విధంగా మాట్లాడుతుంటే మొదట నా మీ ముక్కును నెల రాయాలి కేటీఆర్.

డిజిటల్ మీడియా గురించి మీరు మాట్లాడుతుంటే డిజిటల్ మీడియాలో మీరు కూసిన కారుకూతలు అదే డిజిటల్ మీడియాలో ఉన్నాయి.

మీరు చేసింది నూటికి నూరు శాతం జర్నలిజాన్ని మాయం చేయాలని చూసినా మీ ప్రభుత్వాన్ని కనుమరుగు చేసింది జర్నలిజం.

జర్నలిజంపై మీరు చేసింది రాజ్యాంగానికి తూట్లు పొడిచి ఈరోజు మేము చేసింది గొప్పలు అంటూ జబ్బలు సరుస్తున్న కేటీఆర్.

10 సంవత్సరాలలో జర్నలిజాన్ని రాజ్యాంగంలో ఉన్న హక్కును జర్నలిజం స్వేచ్ఛను అనగా తొక్కి ఈరోజు నేనంటీ నామ్మ అన్నట్టుగా ఉంది కేటీఆర్

జర్నలిజాన్ని లైవ్లో తిట్టిన కేసీఆర్పై కేసు పెట్టాలి కేటీఆర్

భూ కబ్జాల పైన నిజా నిజాలు వెల్లడించిన జర్నలిస్టులపై మీరు చేయించిన దాడులు వాటిని మీడియా ముందు పెట్టాలి.

గతంలో జరిగిన జర్నలిస్టులపై దాడులను పూర్తి బాధ్యత మీరు తీసుకోవాలి .

గతంలో జరిగిన జర్నలిస్టులపై దాడిని ఎంతమంది ఇంటికి వెళ్లి పరామర్శించారు.

ఇసుక మాఫియా మట్టి మాఫియా చేసిన దాడుల్లో పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి మలమూత్రాలు విసర్జించేలా కొట్టిన మీ ప్రభుత్వం

జర్నలిస్టులు అన్న పేరు వింటేనే పిచ్చికుక్క కరిచినట్టు ఎగిరిపడే కేటీఆర్ స్వయంగా దగ్గర ఉండి అడ్డగోలు కారు కూతలు కూసిన మీరు జర్నలిస్టులను కాపాడుతారా.

వార్తలు రాసే జర్నలిస్టులను "నీవు రాస్తావా వ్యా.. ఏ పేపర్ నీది" అన్న వారిని ఏం చేస్తారు...

మొదటగా మీ పద్ధతులను మార్చుకొని జర్నలిజం జోలికి వస్తే తస్మాత్ జాగ్రత్త

నాన్ అక్రిడిటేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా జర్నలిస్టులను ఎవరికించపరిచిన పోలీసులను అడ్డుపెట్టుకొని జర్నలిజం మనుగడనే లేకుండా చేయాలనుకుంటున్న మీ ఆలోచనలని ఎప్పుడూ తిప్పికొడుతూనే ఉంటాం.

జర్నలిజం జోలికి వస్తే ఎవరైనా క్షమిస్తారేమో కానీ మేము క్షమించం ...



జర్నలిజం జోలికి వస్తే నడ్డి విరిచినట్టుగా మేము రాసే కథనాలు ఇంకా ముందు ముందుకు వెళ్తాయి.

జర్నలిజం పేరుట జర్నలిజన్ని కొంతమంది రాజకీయ నాయకులకు బ్రోకరిజంగా చేస్తున్న వ్యక్తులను తొక్కి పట్టి నార తీసేయ్ విధంగా ఉంటుంది ఈ జర్నలిజం..

కర్ణుని చావుకు వెయ్యి కారణాల అన్నట్టుగా జర్నలిజాన్ని మీరు కాల రాయాలని చూస్తే ఉవ్వెత్తున ఎగిసిపడి మీ మెడకు చుట్టుకుంటుంది జర్నలిజం..


ప్రశ్నించే గొంతులను వేలం పాటలో పాడాలని చూస్తే రాజకీయ నాయకుల్లారా..?

100 గొడ్లను తిన్న రా బందు ఒక్క గాలివానికే కుప్పకూలి నట్టుగా కుప్పకూలిచేలా ఉంటాయి మా కథనాలు...

కర్రతో, కత్తులతో సమాధానాలు మీరిస్తే మేము రాసే రాతలతో మీ తలరాతను మారుస్తాం

జర్నలిజం విలువలను తూకాలు పెట్టి కొలిచినట్టుగా మీరు కొలవాలనుకున్న ప్రజలు ఇచ్చే తీర్పులు మాత్రమే జర్నలిజం తోకం వేస్తుంది...

జర్నలిస్టులపై దాడులు జరిగినప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు ఫోన్లు ఎత్తకుండా ఉండి ఇప్పుడు జర్నలిస్టు ఇంటికి వెళ్లి పరామర్శించడం వెనుక ఆంతర్యం ఏంటి..?



ప్రశ్నించే గొంతుక నాన్ అక్రిడేషన్ జర్నలిస్ట్
ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు
రవికుమార్ బుద్దారం
సెల్: 9666480481

# కోతుల బెడద.. ప్రజల ఆందోళన.. చెట్ల పెంపకం

కోతుల బెడద నివారించేందుకు అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలు పెంచాలని, కోతులను అడవులకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. కోతులు పట్టేవారిని ప్రోత్సహించి వారికి ఉపాధి కల్పిస్తే గ్రామాల్లో బెడద ఉండదని అంటున్నారు. అలాగే పంటపొలాలకు కూడా నష్టం ఉండదని అంటున్నారు. అయితే కోతులకు అడవుల్లో ఆవాలసాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. వివిధ రకాల పండ్ల మొక్కలను నాటి గ్రామాల్లో కోతులకు ఆవాసం లేకుండా చేయాలి. అడవుల్లో నేరేడు, సీతాఫలం, వెలగ, రేగు, మారేడు వంటి పండ్ల మొక్కలు నాటాలనిని చెప్పారు. ఇదిలావుంటే అడవుల్లో కోతులకు అనుకూల వాతావరణం కల్పించి మొక్కలను పెంచుతున్నామని అధికారులు అంటున్నారు. ఏరియాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా



మొక్కలు పెంచుతున్నట్లు గతంలో చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అయితే అవేవీ సాధ్యం కాలేదు. ఇదంతా ప్రచారానికి పరిమితం అయ్యింది. ఇప్పటికే అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సరీలు పని చేస్తున్నాయని, అటవీ నర్సరీలు ఉన్న గ్రామ పంచాయతీలు మినహాయించి మిగతా పంచాయతీల్లో నర్సరీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కొక్క నర్సరీకి జనాభా, ఇళ్ల సంఖ్య ఆధారంగా 25 వేల నుంచి లక్ష మొక్కలు పెంపకానికి లక్ష్యాలను నిర్దేశిరచినట్లు వివరించారు. అటవీ శాఖకు 40 లక్షలు, గ్రామ పంచాయితీల నుంచి 98 లక్షలు చొప్పన హరితహారం కార్యక్రమానికి మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల్లో 25 శాతం అటవీ పండ్ల మొక్కల పెంపకాన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా హరితహారం ద్వారా మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కానీ కోతుల బెడద నివారణకు మాత్రం చర్యలు తీసుకోవడం లేదు.

# మసకబారుతున్న సిబిఐ సమర్థత

సిబిఐ చేపడుతున్న కేసుల్లో ఎన్ని నిజాలు నిర్ధారణ అయ్యాయో తెలియడం లేదు. ఎన్ని కేసులు బయటకు వచ్చాయో తెలియడం లేదు. ఇటీవలి కాలంలో కొన్ని కేసులు మాత్రం కేవలం బెదిరింపులకే పరిమితం అవుతున్నాయి. లిక్కర్ కేసులో నిజాలు రాబట్టలేకపోయారు. అంతెందుకు ఐదేళ్లయినా వైఎస్ వివేకాను హత్య చేసిన వారెవరో తేల్చలేదు. నిర్ధారించలేదు. సరికదా కేసును కొలిక్కి తీసుకుని రాలేదు. ఈ కేసులో ఆరోపణలు, విచారణలు ఎదుర్కొంటున్న వారంతా అమయకులని సిఎం జగన్,సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వాపోతున్నారు. సొంత చిన్నాన్న హత్యకేసును కొలిక్కి తేవాలన్న దక్షత కూడా లేకుండా పోయింది. నిజానికి అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం సిఐడిని ఉపయోగించి అనేకానేక కేసులను తవ్వుతూ..అనుమానం ఉన్నవారినల్లా బొక్కలో తోస్తోంది. కానీ వివేకానంద రెడ్డి హత్య కేసులో మాత్రం మిన్నకుంటోంది. ఇక్కడే అందరికీ అనుమానాలు వస్తున్నాయి. సొంత చిన్నాన్న హత్య కేసును ఛేదించలేని చేవ చచ్చిన పాలకుడిగా జగన్ ప్రజల ముందు నిలిచాడు. మానాన్నను చంపినవాళ్లను ఇంకెప్పుడు పట్టుకుంటారని దారుణ హత్యకు గురైన వై.ఎస్. వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి అడిగిన సూటి ప్రశ్నకు నేటికీ సమాధానం దొరకలేదు. సోదరుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తనకు న్యాయం జరగడం లేదని స్వయంగా ఆమె ఆవేదన వ్యక్తంచేయడం కూడా జగన్ వైఫల్యాన్ని ఎత్తి చూపింది. ఈ కేసును హైదరాబాద్కు బదలాయించిన తరవాతనే కొంత కదలిక వస్తోంది. అయినా సిబిఐ కూడా దీనిని తేల్చలేక పోయింది. వివేకా హత్యను ఎవరో కానీ చాలా తెలివిగా చేశారని అనిపిస్తోంది. ఎవరికీ చిక్కకుండా ఉంటున్న చిక్కడు దొరకడు ఎవడో సిబిఐ కూడా పట్టుకోలేక పోతున్నది. అంటే పక్కా ప్రణాళికతోనే చేశారని అనుకోవాలి. ఆనవాళ్లు లేకుండా..అనుమానాలు రాకుండా...విచారణలో దొరక్కుండా హత్యను చాలా పక్కగా చేశారని అర్థం అవుతోంది. సిబిఐ కూడా ఈ విషయంలో కూపీలాగ లేకపోతున్నది. మరోవైపు సిబిఐ విచారణలో భాగంగా అవినాశ్ రెడ్డిని విచారించడం తో వైసిపి ఎందుకనో ఉలిక్కిపడుతోంది. అవినాశ్ రెడ్డి అమాయకుడని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వాపోతున్నారు. రాజకీయంగా అడ్డు తొలగించుకునేందుకే వివేకాను హత్య చేశారన్న ప్రాథమిక అంచనా అంటూ ప్రచారం సాగుతోంది. ఇది నిజమా కాదా అన్నది సిబిఐ దర్యాప్తులో బట్టబయలు కానుంది.




అయితే ఈ మొత్తం వ్యవహారంలో సిఎం జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి, అవినాశ్ రెడ్డిలకు మాత్రం కేసును త్వరగా తేల్చి నిందితులను పట్టుకోవాలన్న పట్టుదల ఎక్కడా కానరావడం లేదు. పులివెందులలో తమ బంధువులు కాకుండా బయటి వ్యక్తులు వచ్చి హత్య చేసే అవకాశమే లేదని కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్రెడ్డిపై తనకు అనుమానం ఉందని డాక్టర్ సునీత.. గతంలోనే చెప్పారు. వివేకా హత్య జరిగి ఐదేళ్లు గడిచినా ఎటూ తేల్చకపోవడంతో సిబిఐ పనితీరుపైనా అనుమానాలు పెరుగు తున్నాయి. నిజానికి వివేకా పట్ల గౌరవం ఉండివుంటే ఈ కేసులో సిఎం జగన్ సీరియస్గానే స్పందించి ఉండేవారు. డాక్టర్ సునీత ప్రశ్నలకు, సందేహాలకు సమాధానం చెప్పవలసి వస్తుందనే మౌనంగా ఉంటున్నారా అన్నది కూడా అర్థం కావడం లేదు. కోడికత్తి కేసు కూడా ఇలాగా నీరుగారి పోతోంది. జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే వివేకా హత్య కేసును ఛేదిస్తారని అంతా భావించారు. కానీ నీరుగార్చే ప్రయత్నాలను ముఖ్యమంత్రిగా జగన్రెడ్డి చేశారన్న అనుమానాలు కూడా బలపడుతున్నాయి. ఎందుకంటే చంద్రబాబు హయాంలో హత్య కేసును దర్యాప్తు చేయడానికి నియమితులైన అధికారులను జగన్ ముఖ్యమంత్రి అయ్యాక బదిలీ చేశారు. వారిలో కొందరికి పోస్టింగులు కూడా ఇవ్వలేదు. హత్య కేసును నీరుగారుస్తున్నారన్న అనుమానం రావడంతో వివేకా సతీమణి హైకోర్టును ఆశ్రయించారు. తన భర్త హత్య కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని ఆమె న్యాయస్థానాన్ని వేడుకున్నారు. సీబీఐ దర్యాప్తు విషయంలో జగన్రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక యూటర్న్ తీసుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టులో పిటిషన్ వేసిన జగన్.. ముఖ్యమంత్రి అయ్యాక సీబీఐ దర్యాప్తు అవసరం లేదని ప్రభుత్వం తరఫున అఫిడవిట్ దాఖలు చేయడం జరిగింది. దీంతో కేసును త్వరితగతిన ఛేదిస్తారని అంతా భావించారు. కానీ అలాంటిదేమీ లేకుండా పోయింది. సొంత బాబాయ్ని దారుణంగా చంపినవారిని పట్టుకోవడానికి జగన్రెడ్డి ఆధీనంలోని పోలీస్ శాఖ ఎందుకు విఫలం అయ్యిందనేదానికి సమాధానం లేదు. అలాగే హత్య ఎవరు చేశారో..ఎందుకు చేశారో పక్కన పెడితే జగన్కు ఇందులో ఆసక్తి లేకుండా పోయిందన్నది వాస్తవం. అందువల్ల ఆయన ఈ కేసును పెద్దగా పట్టించుకోవడం లేదు. వైఎస్ షర్మిల కూడా విచారణ జరగాలని కోరుకుంటున్నారు. దోషులు పట్టుబడాల్సి ఉందంటున్నారు. కానీ కుటుంబంలో ఎక్కడా వివేకానంద మర్డర్పై సీరియస్గా మద్దతు దక్కడం లేదు. ఈ హత్య కేసులో సిబిఐ విచారణ ద్వారా నిజాలు వస్తాయని భావించినా..సిబిఐ కూడా తేల్చలేకపోయింది. సిబిఐ కూడా కేసులు తేల్చడంలో పూర్తిగా విఫలం అవుతోంది.

## ఫీజుల పేరుతో ఇంటర్ పరీక్షల

## హాల్ టికెట్లు ఇవ్వకుంటే కాలేజీలను ముట్టడిస్తాం...

### బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్..



**కూకట్‌పల్లి వెలుతురు:** ఫీజుల పేరుతో ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లు ఇవ్వకుంటే కాలేజీలను ముట్టడిస్తామని బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ హెచ్చరించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ సందర్భంగ కుమార్ యాదవ్ మాట్లాడుతు ఇంటర్మీడియట్ కార్పొరేట్ కళాశాలలు, ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు విద్యార్థులకు ఫీజులు కట్టలేదని హాల్ టికెట్లు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. ఏ ఒక్క విద్యార్థి హాల్ టికెట్ పేరు మీద పరీక్షలు రాయకుండా నష్టపోకూడదని అన్నారు. హాల్ టికెట్లు ఇవ్వకపోతే కళాశాలల ముట్టడికి వెనకాడబోమని విద్యార్థులకు అన్యాయం జరుగుతే సహించేది లేదని కార్పొరేట్, ప్రైవేట్ కళాశాల యజమాన్యాలను హెచ్చరిస్తున్నామన్నారు. అలాగే విద్యార్థులు పరీక్షలను ఆరోగ్యవంతమైన వాతావరణంలో మానసిక ఒత్తిడి లేకుండా వ్రాసే విధంగా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు ప్రయత్నించాలని అన్నారు.

## స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**మేడిపల్లి, వెలుతురు:** బోడుప్పల్‌లోని పల్లవిమోడల్ స్కూల్ ఆవరణలో శనివారము ఉదయం ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ దినోత్సవం "సంస్కృతి" అనే పేరుతో అతిపెద్ద వేదిక పైన ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా ప్రముఖ మనస్తత్వవేత్త, కెరీర్ కౌన్సెలర్, నడవడికలో మార్పుల మెళుకువల అధ్యాపకుడు సుధీర్ సంద్ర, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి తనూజ



విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమమును ముందుగా దీప ప్రజ్వలనంతో ప్రారంభించి, తదనంతరం అతిథులను సత్కరిస్తూ స్వాగతం పలికారు. తరువాత విద్యార్థులు విభాగాల వారిగా వివిధ రకాలైన చక్కని నృత్యాలను ప్రదర్శించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రములో ప్రీ ప్రైమరీ విద్యా విభాగమును ముగించుకొని ప్రాథమిక విద్యలోకి అడుగిడుతున్న చిన్నారులను ఈ సందర్భముగా ప్రశంసాపత్రాలను ఇస్తూ సన్మానించారు. ప్రత్యేక ప్రతిభను కనబరిచిన ఉపాధ్యాయులను కూడా వేదిక పైన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ముఖ్య అతిథి సుధీర్ సంద్ర మాట్లాడుతూ విద్యార్థుల మనస్థత్వాలను బట్టి తల్లిదండ్రులు నడుచుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. నూతన పద్ధతుల ద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధికి ఎలా కృషి చేయాలో తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి తనూజ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు వారిలో దాగిఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తామని తెలియజేశారు. పాఠశాలలో ఆటపాటలు కూడా ఎంతో అవసరమని వాటివల్ల పిల్లలు శారీరకంగా, మానసికంగా బలపడుతారని వివరించారు. చిన్నారుల ప్రతిభను గుర్తించి వారి సృజనాత్మకతకు గుర్తుగా విజేతలకు బహుమతులను అందించారు. విద్యార్థి పెద్దలకు, తల్లిదండ్రులకు విధేయుడుగా నడుచుకున్న వారు ఉత్తమ విద్యార్థిగా రాణించగలరని తెలియజేశారు.

## రోడ్డుపై దొరికిన నగదు..

## కెపిహెచ్బి పోలీసులకు అప్పగించిన యువకుడు..

**కెపిహెచ్బి కాలనీ, వెలుతురు:** రోడ్డుపై పడిన నగదును స్వాధీనం చేసుకున్న ఓ యువకుడు పోలీసులకు అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. కెపిహెచ్బి కాలనీలోని తనిష్క జువెలరీ షాప్‌లో సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తున్న మహేష్ చారి కెపిహెచ్బి




కాలనీలోని తొమ్మిదవ పేస్ దగ్గర బ్యాగు పడి ఉంది. దీన్ని గమనించిన మహేష్ చారి బ్యాగు తీసి చూడగా అందులో 48,300 రూపాయల నగదు కనిపించింది. దీంతో మహేష్ చారి నేరుగా నగదును తీసుకువెళ్లి కేపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్ సిఐ వెంకన్నకి అందజేశారు. మహేష్ చారి నిజాయితీకి సీఐ మెచ్చుకొని అభినందనలు తెలియజేశారు. నగదు పోగొట్టుకున్న వారు నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సంబంధిత పత్రాలు అందజేసి తీసుకువెళ్లాలని సిఐ సూచించారు.

## ఘనంగా వాసుదేవరావు జన్మదిన వేడుకలు...

### శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...

**ఆల్విన్ కాలనీ వెలుతురు:** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుణగంటి వాసుదేవరావు జన్మదిన సందర్భంగా సోమవారం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వాసుదేవరావు ను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, సమ్మద్, షౌకత్ అలీ మున్నా, జగదీష్, వెంకటేష్ గౌడ్, సత్యనారాయణ, పద్మయ్య, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# మా పిల్లల భవిష్యత్తు ఏం కావాలి..?

### సమయపాలన పాటించని ఉపాధ్యాయుడు..!!

### లెట్ వచ్చిన సారుకే వత్తాసు పలుకుతున్న ప్రధానోపాధ్యాయుడు...!!

### నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద పాఠశాలల్లో రోజు ఇదే పరిస్థితా...??

### 10మంది విద్యార్థులకు..ఐదుగురు టీచర్స్...

### సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి...

### ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):** ఆ పాఠశాల రూటే సపరేట్.. ఉన్న పదిమంది విద్యార్థులకు 5 మంది ఉపాధ్యాయులు ఉంటే అందులో రోజు ఎవరో ఒకరు సెలవు పై వెళ్తున్నట్లు తెలుస్తుంది.అంతే కాకుండా సమయపాలన పాటించకపోవడంలో ఆ ఉపాధ్యాయుల ప్రత్యేకత.

సోమవారం ఉదయం 10:30నిముషాలు దాటుతున్న జీవశాస్త్రం బోధించే ఉపాధ్యాయుడు రాకపోవడం ఇదే విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని వివరణ కోరగా సారు బండి (వాహనం ) పాడయింది ఈ రోజు కొంచెం లేట్ వస్తారని పాఠశాల ప్రధానో పాధ్యాయుడే చెప్పుకోరవడం చేస్తున్నారు.ఏకోపాధ్యాయులు ఉన్న పాఠశాలలో సెలవులు మాత్రం ఉండవు కానీ ఒకే పాఠ శాలలో ఐదుగురు ఉపాధ్యాయులు ఉంటే ఎవరో ఒకరు సెలవుపై వెళ్లాల్సిన పరిస్థితి




విడ్డూరంగా ఉంది.సమయపాలన పాటించకుంటే సర్ది చెప్పాల్సిన ప్రధానోపాధ్యాయుడే లేటు వస్తాడని చెప్పుకు రావడం ఎంతవరకు సమంజసమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం ఈ పాఠశాలలో నెలకొంది. సమయపాలన పాటించని ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.





### కూకట్‌పల్లి నియోజకవర్గంలో విజయ సంకల్ప యాత్రకు

# ప్రజల నుండి విశేష ఆదరణ..

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్నపల్లి సూర్యరావు...

**కూకట్‌పల్లి, వెలుతురు:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మళ్లీ విజయం సాధించాలని, పదేళ్ల పాలనలో మోడీ దేశాభివృద్ధి కోసం తీసుకువచ్చినటువంటి అనేక పథకాలను, చారిత్రాత్మకమైన నిర్ణయాలను, చట్టాలను ప్రజలకు తెలియజేస్తు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో చేస్తున్న విజయ సంకల్ప యాత్ర ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గంలో కొనసాగింది.

విజయ సంకల్ప యాత్రకు ముఖ్య అతిథులుగా జాతీయ నాయకుడు మధ్యప్రదేశ్ వ్యవహా రాల ఇన్చార్జ్ మురళీధర్ రావు, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్నణపల్లి సూర్యరావు మాట్లాడుతూ విజయ సంకల్ప యాత్రకు బ్రహ్మరథం పడుతున్న కూకట్‌పల్లి ప్రజలకు ఎల్లవేళలా భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, అదేవిధంగా దేశం సుభిక్షంగా సురక్షితంగా ఉండాలంటే మళ్ళీ నరేంద్ర మోడీ రావాలి అన్నారు. దేశం కోసం నిస్వార్థంగా ప్రజాసేవ అనే తపస్సు చేస్తూ భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపే వారి ప్రయత్నంలో మనం కూడ వారితో కలిసి నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ దేశమైన నా భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు విస్తరింపజేసి ప్రతి హిందువుకు రక్షణగా భారతదేశ ఉందని భరోసా ఇస్తూ ప్రపంచ మానవాళిలో శాంతిని నెలకొల్పినటువంటి మహోన్నత వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈ ప్రపంచానికి ఎటువంటి ఆపద వచ్చినా సమస్య వచ్చినా వాటి నుంచి బయటపడేటువంటి మార్గం, ధైర్యం, భరోసా ఇచ్చేటువంటి దేశం ఏదైనా ఉంది అంటే, అది కేవలం నా భారతభూమి మాత్రమే అని గర్వంగా చెప్పుకునే విధంగా నేడు భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా గుర్తింపు తెచ్చుకుందన్నారు.

ఈ ప్రపంచం గుర్తించిన శక్తివంతమైన నాయకుడు నరేంద్ర మోడీని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని గుర్తు చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఒకటే నిర్ణయించుకున్నారు గల్లీలో ఎవరున్నా సరే ఢిల్లీలో మాత్రం నరేంద్ర మోడీ ఉండాలని వారికి మరో అవకాశం కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ విజయ సంకల్ప యాత్రలో పాల్గొన్న అన్ని వర్గాల ప్రజలకు, మన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు, ధన్యవాదాలు తెలిపారు.

# మోడీ పథకానికి... ఆధార్ అడ్డు...!

### పీఎం విశ్వకర్మ యోజన నవాబ్ పేట్ మండల వాసులకు అందని ద్రాక్షల మారనుందా...??

### ఆధార్ లో కె.వి రంగారెడ్డి జిల్లా కాకుండా వికారాబాద్ జిల్లా ఉంటేనే దరఖాస్తు స్వీకరణ..!!

### జిల్లా పేరు మారకపోవడంతో ఆవేదనకు గురవుతున్న నవాబ్ పేట్ మండల వాసులు ...??

### ఆధార్ కేంద్రాలు గ్రామాలల్లో ఏర్పాటు చేసి వికారాబాద్ జిల్లాగా మార్చేందుకు అధికారులు చొరవ చూపాలి...!!

### ప్రజా ప్రతినిధులు అధికారులను విజ్ఞప్తి చేస్తున్న నవాబుపేట మండల ప్రజలు ...!!

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి(వెలుతురు న్యూస్):** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గతేడాది పీఎం విశ్వకర్మ పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం పేద వారిని,వివిధ రకాల వృత్తులపై ఆధారపడి జీవించే వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆర్థిక సాయంతో



పాటు, తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తోంది.కానీ ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు మాత్రం ఆధార్ కార్డు అడ్డుకట్ట వేస్తోందనే చెప్పవచ్చు.వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల ప్రజలు ప్రధానమంత్రి మోడీ తీసుకువచ్చిన విశ్వకర్మ యోజన పథకం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని తెలుస్తుంది.గతంలో నవాబ్ పేట్ మండలం ఉమ్మడి రంగారెడ్డిలో ఉంది.అప్పటి ప్రభుత్వం నూతనంగా 2012 సంవత్సరంలో ఆధార్ కార్డులు గుర్తింపు కార్డుగా జారీ చేశారు.కావున నవాబ్ పేట్ మండల ప్రజలు జిల్లా కె.వి రంగారెడ్డి ఉండడంతో ఆధార్ పైన కూడా కె.వి రంగారెడ్డి అని జిల్లా పేరు రావడం జరిగింది.కానీ నేడు జిల్లాల విభజన అనంతరం నవాబుపేట మండలం వికారాబాద్ జిల్లాలో చేర్చారు.గతేడాది పీఎం విశ్వకర్మ పథకాన్ని ప్రకటించిన మోడీ ప్రభుత్వం ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు కొత్త చిక్కు వచ్చి పడింది. ఆధర్ లో వికారాబాద్ జిల్లా ఉంటేనే ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ అవుతుంది.లేదంటే రిజెక్ట్ అవుతుంది.దీనితో లబ్ధిదారుల్లో ఆవేదనకు గురవుతున్నారు.దీంతో నవాబుపేట మండలంలో సగానికి పైగా ఉన్న లబ్ధిదారులకు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం అందని ద్రాక్షలా మారిందనే చెప్పుకోవచ్చు. ఆధార్ కార్డులో వికారాబాద్ జిల్లా పేరు మారాలంటే నవాబ్ పేట్ మండల వాసులు ఆధార్ కేంద్రాల చుట్టూ ప్రదక్షణ చేయాల్సిన పరిస్థితి ఎదురైందని చెప్పుకోవచ్చు.సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలల్లో ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేసి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే పథకాలకు ఆధార్ కార్డులో అడ్డుగా ఉన్నటువంటి కే.వి రంగారెడ్డి జిల్లా పేరును వికారాబాద్ జిల్లాగా మార్చే విధంగాచూడాలని నవాబ్ పేట్ మండల ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో వర్గ విబేధాలు సరికాదు

### అధ్యక్షులకు తెలవకుండానే పార్టీలో జాయినింగ్.

### కొత్త వారికే ప్రాధాన్యత ఎక్కువ పాత వారి పరిస్థితి ఏమిటి ?

### కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్

**శంకర్‌పల్లి ఫిబ్రవరి 26 (వెలుతురు):** శంకర్ పల్లి మున్సిపల్, మండల కాంగ్రెస్ పార్టీలో విభేదాలు మొదలయ్యాయి గత 30 సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడి పని చేసిన వాళ్లకు ఎలాంటి విషయాలు తెలవకుండానే కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు, కొత్త వారిని జాయినింగ్. చెప్పకుండా ఒక వర్గానికి మాత్రమే కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడం చాలా



విచారకరం అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి ఉంటే పామేన భీమ్ భరత్ ను భారీ మెజారిటీ తో చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే గా గెలిపించుకునేవాళ్లం కానీ ఈరోజు పార్టీ అధికారంలోకి రాగానే తమ సొంత వ్యాపారాలు, స్వలాభం కోసం వచ్చి పార్టీలో వర్గ విభేదాలు చూపడం సరైనది కాదని పట్నం సునీత మహేందర్ రెడ్డి రాకతో కాంగ్రెస్ పార్టీ లో మహేందర్ రెడ్డి వర్గం పాత వర్గానికి ఎలాంటి ప్రధ్యాన్యత ఇవ్వడం లేదని, కనీసం గ్రామాలలో ఉన్న పార్టీ అధ్యక్షులకు గాని, మండల, మున్సిపల్, కార్యవర్గానికి కానీ, ఎలాంటి సమాచారం లేకుండా పార్టీ కోసం కాకుండా వ్యక్తిగత స్వలాభం కోసం వచ్చే వ్యక్తుల కోసం కాకుండా, పార్టీ కోసం పనిచేసేవారిని కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించాలని, ఇలాంటి విషయాలు అందరు కలిసి నిర్ణయాలు తీసుకుంటే పార్టీకి పార్టీ కోసం కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు విలువ ఇచ్చినట్టు ఉంటదని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ అన్నారు. ఇప్పటికైనా సీనియర్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే
# చట్టరిత్య కఠిన చర్యలు తప్పవు

- చిన్న పిల్లలను కిడ్నాప్ చేస్తున్నారనే అనుమానంతో అమాయక ప్రజలను కొట్టొద్దు
- 100 డైల్ కానీ, సమీప పోలీసు స్టేషన్‌కు గాని సమాచారం అందించాలి
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



**జహీరాబాద్, 26 ఫిబ్రవరి, వెలుతురు :** చిన్న పిల్లలను కిడ్నాప్ చేస్తున్నారనే అనుమానంతో అమాయక ప్రజలను కొట్టొద్దన్ని సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా జిల్లాలో, పొరుగు జిల్లాలలో చిన్న పిల్లలను కిడ్నాప్ చేస్తున్నారని కొన్ని వదంతులు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొంతమంది అమాయక ప్రజలను కొడుతున్నారని, మన జిల్లాలో కూడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. కావున సంగారెడ్డి జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైన చిన్న పిల్లలను కిడ్నాప్ చేస్తున్నారనే అనుమానం వచ్చినట్లైతే, అట్టి వ్యక్తులను పట్టుకొని 100 డైల్ కానీ, సమీప పోలీసు స్టేషన్ కు గాని సమాచారం అందించాలని సూచించారు. కానీ కిడ్నాప్ చేస్తున్నారనే అనుమానంతో అమాయక ప్రజలను కొట్టి, ఇబ్బందులకు గురిచేసి, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే అట్టి వ్యక్తులపై చట్ట రిత్య కఠిన చర్యలుంటాయని తెలియజేశారు.

## 28న విజయ సంకల్ప యాత్రను
# విజయవంతం చేయాలి

**బీజేవైెమ్ అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పాటిల్**



**జహీరాబాద్, 26 ఫిబ్రవరి, వెలుతురు :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంటులో ఈ నెల 28 బుధవారం నిర్వహించబడే విజయ సంకల్ప బస్సు యాత్ర కు ముఖ్యఅతిధిగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, పొలిటికల్ ఇంచార్జి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి రానున్నారని బీజేవైెమ్ అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధులకు కప్పడ్ నుంచి బీజేవైెమ్ నాయకులు భారీ యాత్రతో, బైక్ ర్యాలీతో స్వాగతం పలకడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ యాత్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి చేసిన పనులు, ఆయన నాయకత్వంలో దేశం సాధించిన అభివృద్ధి, రాష్ట్రానికి కేంద్రం విడుదల చేసిన నిధులు, పథకాలను ప్రజలకు వివరించాలని బీజేవైెమ్ అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పాటిల్ కోరారు.

## మహిళా సభా సోషల్ సర్వీస్ ఎన్ జీ యో
# ప్రారంభోత్సవానికి హాజరైన జ్యోతి పండాల్

**జహీరాబాద్, 26 ఫిబ్రవరి, వెలుతురు :** తెలంగాణ రాష్ట్రం చేత గుర్తింపు పొందిన మహిళా సభా సోషల్ సర్వీస్ ఎన్ జీ యో ప్రారంభోత్స వానికి జేపీ చారిటబుల్ అండ్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ రాష్ట్ర పూలే అవార్డ్ గ్రహీత జ్యోతి పండాల్ ముఖ్య అతిధిగా హాజరై రిబ్బన్ కట్ చేసి వ్యవస్థాపకుడైన మొహమ్మద్ రఫీకి హార్దిక శుభాకాంక్షలు




తెలియజేశారు. అదేవిదంగా ఎండీ రఫీ జ్యోతి పండాల్‌ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్యోతి పండాల్ వారు చేస్తున్న సేవలని అభినందించి మేనేజింగ్ డైరెక్టర్ మరియు టీమ్ మెంబెర్స్‌ను సన్మానించారు. ఈ ఎన్ జీ యో చేపడుతున్న సేవలను మన జహీరాబాద్ నియోజకవర్గం వాసులు అందరూ కూడా ఉపయోగించుకోవాలని జ్యోతి పండాల్ తెలిపారు. అలాగే వివిధ మండలాల్లో కుస్తీ పోటీల్లో పాల్గొని గెలిచిన మొహమ్మద్‌ని జ్యోతి పండాల్ అభినందించింది సన్మానించారు. అదేవిదంగా మన జహీరాబాద్ టౌన్ కి మంచి పేరు తీసుకువస్తున్న వారిని ఈ సందర్భంగా జ్యోతి పండాల్ అభినందించారు.

## నంగునూర్ మండల కేంద్రంలో
## శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజా

**నంగునూర్ మండలం వెలుతురు ఫిబ్రవరి26:** నంగునూర్ మండల కేంద్రంలో పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో పద్మశాలి సమాజానికి ఆదర్శపురుషుడు స్వతంత్ర సమర యోధుడు తెలంగాణ ఉద్యమకారుడు మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజా చేయడం జరిగింది వారు మాట్లాడుతూ 1938లో పౌరహక్కుల ఉద్యమ సత్యాగ్రహంలో పాల్గొని పుత్లీబౌలిలో అరెస్టయ్యారు 1940లో న్యాయవాద వృత్తి చేసేటప్పుడు బాపూజీ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసేవారి తరఫున వాదించి కేసులను గెలిపించేవారు 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నారు 1940లో ఆంధ్ర మహాసభలో చేరి ఖద్దరు వస్త్రాల ప్రచారం అమ్మకం చేపట్టారు 1942 క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో ఆబిడ్స్ పోస్టాఫీసుపై కోఠిలో ఉన్న బ్రిటిష్ రెసిడెన్సీపై జాతీయ జెండా ఎగురవేసి సంచలనం సృష్టించారు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని అతి త్వరలోనే ప్రజా ప్రతినిధులు పద్మశాలి పెద్దల సమక్షంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేయటం జరుగుతుంది అనీ కులపెద్దలు ఈ సందర్భంగా పేర్కొన్నారు
ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజ సభ్యులందరు పాల్గొనడం జరిగింది



## పెట్రోల్ బంకులో
# విద్యుత్ఘాతం...

**బంకులో పనిచేస్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలు**

**మేనేజ్మెంట్ నిర్లక్ష్యమే కారణం**

**కొల్చారం, ఫిబ్రవరి 26 (వెలుతురు న్యూస్):** పెట్రోల్ బంక్‌లో విద్యుత్ఘాతంతో ఇద్దరూ వర్కర్లు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం సాయంత్రం పోతంశెట్టి పల్లిలో చోటుచేసుకుంది. మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతనశెట్టిపల్లి చౌరస్తా లోని జాతీయ రహదారిపై ఉన్న హెచ్.పి పెట్రోల్ బంక్ లో సోమవారం సాయంత్రం విద్యుత్ ప్రమాదం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం బంకులో పనిచేస్తున్న వర్కర్లు అంసాన్పల్లి గ్రామానికి చెందిన గొల్ల మహేష్, చిన్నగన్పూర్ గ్రామానికి చెందిన కడల కుమార్ లు ఇనుప బల్ల సహాయంతో బంక్ లోని సీలింగ్కు బూజు దులుపుతుండగా బంకు ఎదురుగా ఉన్న కరెంటు స్తంభం నుండి క్రిందకు వేలాడుతూ ఉన్న కరెంటు వైర్ కు ఇనుప



బల్ల తగలడంతో విద్యుత్ షాక్ తగిలి ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న కొల్చారం



ఎస్సై మహమ్మద్ గౌస్ బాధితులను చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా పెట్రోల్ బంక్ లో విద్యుత్ వైర్లు కిందుగా వేలాడుతున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించిన బంకు యజమానులదే బాధ్యత అని స్థానికులు మండిపడుతున్నారు.





## తెలంగాణ అమరవీరుడు లక్ష్మణ్ యాదవ్‌కు
# నివాళులు అర్పించిన బి.ఆర్.ఎస్. నాయకులు

**జహీరాబాద్, 26 ఫిబ్రవరి, వెలుతురు :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతానికి చెందిన తెలంగాణ అమరవీరుడు సిరిగిరి లక్ష్మణ్ యాదవ్ 14 వ వర్ధంతిని పురస్కరించుకొని బి.ఆర్.ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం వారి స్వగ్రామమైన హెూతి – బి గ్రామంలో వారి సమాధి వద్ద లక్ష్మణ్ యాదవ్ స్తూపం వద్ద ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మలి దశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో లక్ష్మణ్ యాదవ్ ప్రాణ త్యాగాన్ని నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్ మాట్లాడుతూ ఆనాటి ఉద్యమ సారథి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అమరవీరుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం, కుటుంబ సభ్యులలో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇచ్చారని అన్నారు. ప్రస్తుతం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల ప్లాటు, అమరవీరుల కుటుంబ సభ్యులకు ప్రతి నెల పెన్షన్ ఇస్తామని తెలిపారని వాటిని వెంటనే అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్, పార్టీ మండల అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్, ఇప్పపల్లి సహకార సంఘం చైర్మన్ మచ్చేందర్, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ యాకూబ్, సామాజిక వేత్త పెద్ద గొల్ల నారాయణ, పర్వేజ్ పటేల్, రాజా రమేష్ యాదవ్, నరేష్ రెడ్డి, మహమ్మద్ గౌస్, శేఖర్, లక్ష్మణ్ యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం
# రైతు ప్రాణాలు తీస్తుంది..

**వ్యవసాయ కార్మిక సంఘం**

**రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

**కరీంనగర్, వెలుతురు ఫిబ్రవరి26:** ఎన్నికల హామీలను తుంగలోతొక్కి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రైతుల ప్రాణాలు తీస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్,రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి ఆరోపించారు.

ఢిల్లీ రైతాంగ పోరాటంపై మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వేతిరెక విధానాలను నిరసిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో నల్ల రిబ్బేన్లు కళ్లకు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్, వెంకటరెడ్డి మాట్లా డుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చని నేపథ్యంలో రెండవ దప రైతాంగం పోరాటాన్ని ప్రారంభించారని రైతాంగ కేంద్ర ప్రభుత్వాన్ని ,రైతుల పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలనీ, భారత రైతులకు వ్యతిరేకంగా ఉన్న WTOను బాయికాట్ చేయాలనీ కోరారని,హర్యానా, ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై కాల్పులు జరిపి యువరైతు మరణానికి కారణమైన హర్యానా పోలీసులపై క్రిమినల్ కేసులు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు పండించే పంటలకు C2 +50 ఫార్ములా డాక్టర్. M.S. స్వామినాధన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, రైతుల రుణాలు మాఫీ చేయాలని, విద్యుత్ రంగ సంస్కరణలు నిలిపివేయాలని, వ్యవసాయానీకి ఉచిత విద్యుత్ అమలు చేయాలని అడిగితే మోడీ ప్రభుత్వం

రైతులపై రబ్బర్ బుల్లెట్లతో కాల్చడం,బాష్పా వాయువు ప్రయోగించడం,రహదార్లకు అడ్డంగా మేకులు నాటడం లాంటి క్రూరమైన చర్యలకు పాల్పడుతున్నారన్నారని విమర్శించారు. నాడు జనరల్ డయ్యర్ కంటే కూడా విచక్షణ రహితంగా నేడు మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని,ఈ దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం కేవలం కార్పొరేట్ ప్రయో జనాలకోసమే పనిచేస్తున్నారని,రైతాంగాన్ని, కార్మికవర్గాన్ని కార్పొరేట్లు బానిసలుగా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు మిల్కూరి వాసుదేవ రెడ్డి,పోనగంటి కేదారి,బికెఎంయు జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్ ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ విద్యార్థి యువజన నాయకులు బీమా సాహెబ్ ,యుగేందర్ మహేందర్ తిరుపతి నాయక్ మచ్చ రమేష్ శ్రీకాంత్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ ఉర్సు ఉత్సవలా పోస్టర్ ను విడుదల చేసిన
# ఎంపీపీ గుత్తా ఉమాప్రేమ్ చందర్ రెడ్డి

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:** రాచకొండ లో గల హాజ్రత్ గాలిబ్ షాహిద్ దర్గా ఎంతో ఆధ్యాత్మిక తను సంచరించుకుందని, చరిత్రత్మకు నిలయంగా ఉందని ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి అన్నారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా వాల్ పోస్టరను ఆమె ఆవి ష్కరణ చేశారు. రాచకొండ ప్రాంత ప్రకృతి అందాలు ఊటి అందాలకు తలపిస్తాయని అన్నారు. హిందూ ముస్లిం లు సోదరా భావంతో మత సామరష్యానికి అతీతంగా ఉంటారని అన్నారు. దర్గా మూతవాలి మహమ్మాద్ సులేమాన్ మాట్లా డుతూ వచ్చే మార్చి నెల 6వ తేదీ నుండి 10 తేదీ వరకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, సూదురా ప్రాంతాలనుండి ఊర్సుకు వచ్చే భక్తులకు మంచినీటి వసతి, వైద్య క్యాంప్, పోలీస్ క్యాంప్, పారిశుధ్య సమస్యలు తలేతకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. మార్చి 6న నారాయణపురం మండలకేంద్రం నుండి గంధం



ఊరేగింపు ఉంటుందని ఈ కార్యక్రమానికి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరు కానున్నారని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్, నాయకులు ఉప్పల లింగస్వామి, జక్కిడి బాలరెడ్డి, బాలు నాయకు, మాజీ సర్పంచ్ కొనరెడ్డి నర్సింహా,, ఎండీ నహీమ షరీఫ్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,వార్డ్ సభ్యులు అడ్డు ముస్తఫా ఖాన్, సురకంటి జనార్దన్ రెడ్డి, ప్రముఖ సింగర్ పాశం రాములు, వృద్ధుల సంఘం అధ్య క్షులు పాశం ధర్మయ్య, ఉప్పల రాజయ్య, అబ్బు, రాచకొండ రవి నాయక్, జనగామ అంజయ్య, చిలివేరు గాలయ్య,జక్కిడి మల్లారెడ్డి, జక్కా భూషణ్, ఇమ్రాన్, బిక్షం, లాలు నాయక్, మహబూబయ మసీదు ఛైర్మెన్ ఎండీ యూసుఫ్, భూపని సంజీవ ఏపూరి గోపాల్, కట్ల లింగయ్య, ఎట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతు మరణానికి మోదీ ప్రభుత్వం బాధ్యత వహించాలి

### బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని



**వెలుతురు న్యూస్: రామన్నపేట యాదాద్రి జిల్లా**
కనీస మద్దతు ధర చట్టం కోసం ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసుల దాడిలో శుభ కరణ్ సింగ్ అనే రైతు మరణానికి బీజేపీ బాధ్యత వహించాలని బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతుల పై పోలీసుల దాడిని ప్రజాస్వామ్యవాదులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. రైతుల సమస్యలను పరిష్కరించలేని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దాడి చేసి రైతులను చంపడం దుర్మార్గ చర్య అని అన్నారు. ఫిబ్రవరి 21న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టిన రైతాంగం పై పంజాబ్, హర్యానా సరిహద్దు. ఖీ నౌరి. వద్దా రైతాంగం పై పోలీసు యంత్రాంగం జరిపిన పాశావిక దాడులలో మరణించిన శుభ కరణ్ సింగ్ కుటుంబానికి సంతానం సంతాపాన్ని తెలిపారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం గతంలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతంగంపై కాల్పులు జరిపి రైతులను పొట్టన పెట్టుకున్న బిజెపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. పోలీస్ కాల్పుల్లో మరణించిన శుభ కరణ్ సింగ్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించి పోలీసు కాల్పుల్లో క్షేత్రగాత్రులైన రైతు కుటుంబాలకు 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులపై కాల్పులు జరిపిన పోలీసులను తక్షణమే గుర్తించి వారిని ఉద్యోగం నుండి తొలగించవలసిన బాధ్యత మోడీ ప్రభుత్వం పై ఉందని బి.ఎస్.పి నకిరేకల్ ఇంచార్జి మేడి ప్రియ దర్శిని అన్నారు.






# మారిపోనున్న వికారాబాద్ రైల్వే స్టేషన్...

### 24.35కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ నవీకరణ పనులు ప్రారంభించి మోడీ...!!

### అమృత్ మిషన్ లో వికారాబాద్ రైల్వే స్టేషన్‌కు చోటు దాకడం హర్షనీయం ఎమ్మెల్యే కాలే యాదయ్య...!!

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
వికారాబాద్ రైల్వే స్టేషన్ మరింతగా మారిపోనుంది.ప్రయాణికుల సౌకర్యాలకు ప్రాధాన్యత కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. అమృత్ మిషన్‌లో భాగంగా దేశంలో 554 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు బీజేపీ సర్కారు శ్రీకారం చుట్టింది.ఈ మేరకు సోమవారం ప్రధాని మోదీ రైల్వే స్టేషన్ల నవీకరణ పనులను వర్చువల్‌గా ప్రారంభించారు. అమృత్ మిషన్‌లో వికారాబాద్ రైల్వే స్టేషన్‌కు కూడా చోటు దక్కింది.రూ.24.35కోట్లతో వివిధ వసతులు కల్పించనున్నారు.ప్రయాణికులు విశ్రాంతి తీసుకోవడానికి ఎసి గది నిర్మించనున్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రైల్వే స్టేషన్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్,ప్లాట్ ఫామ్, టాయిలెట్స్ నిర్మాణాలు,దివ్యాంగులకు అనుకూలమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. రైల్వే స్టేషన్ లో అధునాతన పబ్లిక్ అనౌన్స్ మెంట్ విధానం, ఎల్ఈడి డిస్ ప్లేతో స్టేషన్ పేరు కలిగిన




బోర్డులు,వినియోగదారులకు అనుకూలమైన సూచికల ఏర్పాటు వంటి అదనపు సౌకర్యాలను కల్పించడం జరుగుతుంది. వికారాబాద్ రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ కే.శ్రీనివాస్, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేస్ దేశం మొత్తంలో అతిపెద్ద ట్రాన్స్పోర్ట్ నెట్ వర్క్ అని అన్నారు. తక్కువ ధరతో ఎక్కువ దూరం ప్రయాణం చేయవచ్చని, అలాగే , సరకు రవాణాకి అనువైన వ్యవస్థ అని వివరించారు.

తెలంగాణ రాష్ట్రంలో రైల్వే విస్తరణ, అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందన్నారు.అమృత్ మిషన్‌లో వికారాబాద్ రైల్వే స్టేషన్ కు చోటుదక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పబ్‌లపై చర్యలు తీసుకోవాలి...

**శేర్లింగంపల్లి వెలుతురు:**
నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పబ్‌లపై చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు పోలీసులను కోరారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పబ్ లు ఆదివారం నుండి గురువారం వరకు అర్ధరాత్రి 12 గంటల సమయం మరియు శుక్రవారం, శనివారం మాత్రం అర్ధరాత్రి ఒంటిగంట వరకు కొనసాగించుకోవచ్చని ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖ వారి నిబంధనలు ఉన్నా మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైటెక్ సిటీ నో హెూటల్ అంతర్భాగంలో నో హెూటల్‌కి సంబంధించిన ఎక్సైజ్ శాఖ అనుమతులతో అర్టిస్ట్రీ బార్ అండ్ రెస్టారెంట్ మాత్రం నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 4 గంటల వరకు కొనసాగించడం జరుగుతుంది. కానీ నో హెూటల్ అనుమతులతో కేవలం మద్యం సరఫరా మాత్రమే చేయాలని గతంలో పలువురు ఎక్సైజ్ శాఖ నుండి ఆర్టిఏ ద్వారా తీసుకున్న లేఖలో వివరంగా అందజేశారు. కానీ అర్టిస్ట్రీ పబ్ నిర్వాహకులు మాత్రం నిబంధనలకు విరుద్ధంగా రాత్రి 12 గంటల తర్వాత పబ్ ను నిర్వహిస్తూ హెూటల్ కి వచ్చిన అతిధులను కాకుండా ఇతరులను బయటి వారిని ఎంట్రీ పేరుతో




సుమారు ఒక మనిషి దగ్గర నుండి 4000 వేల రూపాయలను వసూలు చేస్తున్నారని అన్నారు. దీనిపై వెంటనే విచారణ జరిపించి సైబరాబాద్ సీపీ, మరియు మాదాపూర్ ఏసిపి, మాదాపూర్ సిఐ లు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# పార్టీ మారాలనుకునేవారు వారు ముందుగా పదవికి రాజీనామా చేయాలి

**శంకర్ పల్లి ఫిబ్రవరి 26 (వెలుతురు) :** బి ఆర్ఎస్ పార్టీ గుర్తు పై గెలిచిన వారు పార్టీ మారాలనుకుంటే ఆ పదవులకు రాజీనామా చేసి వేరే వేరే పార్టీలో చేరాలని శంకర్పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం చేవెళ్ల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ ల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన కౌన్సిలర్లు పార్టీకి, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి వేరే పార్టీ లో చేరాలని అలాగే వైస్ చైర్మన్ గా బిఆర్ఎస్ హాయంలో ఆయన బి వెంకట్రాంరెడ్డి కూడా కౌన్సిలర్ పదవికి పార్టీకి రాజీనామా చేసి వేరే పార్టీ లో చేరాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శ్వేతా పాండురంగారెడ్డి, పార్సి రాధా బాలకృష్ణ, లక్ష్మమ్మ రాంరెడ్డి, శ్రీనాథ్ గౌడ్, చంద్రమౌళి, సిహెచ్ అశోక్, గోపాల్ పాల్గొన్నారు.






# శ్రీ కైలాసగిరి శివాలయంలో శివ స్వాముల పడిపూజ

### శివనామ స్మరణంతో మారు మోగిన శివాలయం

### కనుల పండుగగా సాగిన శివ స్వాముల పడి పూజ

**జహీరాబాద్, 26 ఫిబ్రవరి, వెలుతురు :**
జహీరాబాద్ పట్టణములో శ్రీ కైలాసగిరి శివాలయంలో దత్తు రెడ్డి, గురు స్వాముల అధ్వర్యంలో శివ స్వాముల పడి పూజ కార్యక్రమం సోమవారం రాత్రి భక్తి శ్రద్దలతో కన్నుల పండుగ ఘనంగా నిర్వహించారు. శివ స్వాముల పడి పూజా కార్యక్రమం ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ కార్య క్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా శ్రీ కైలాసగిరి పూజారి గణేష్ స్వామి పూజ్య కార్యక్రమం ప్రారంభించారు. శివ పడి పూజ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ శివ స్వాములు పాల్గొన్నారు. ఈ పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. అనంతరం 12 జ్యోతిర్లింగాల పడిమెట్లపై ఒక్కొక్కటిగా హారతి కర్పూరం వెలిగిస్తూ పూజా కార్యక్రమం జరిపించారు. శివ స్వాములు వేసిన దండ కాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ప్రేమ్ స్వామి, మల్లు స్వామి, సునీల్ స్వామి, ప్రదీప్, నందు స్వామి, హరికృష్ణ, నాగేష్, శరత్, రమేష్, సుభాష్, అప్పు, రాజశేఖర్ రెడ్డి, శీను, ఆకాష్, రవి, అశోక్, శివ, శ్రీనివాస్ స్వాములు భక్తులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపిన నంగునూర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ బి.కిషన్

**నంగునూర్ మండలం, వెలుతురు ఫిబ్రవరి26:**
ఫిబ్రవరి 28 నుంచి నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కోసం మండల కేంద్రమైన నంగునూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి కిషన్ తెలిపారు. ఈ పరీక్షల రాసే ప్రథమ సంవత్సరం విద్యార్థులు నంగునూరు నుంచి 68 అక్కినపల్లి మోడల్ స్కూల్ నుంచి 84 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నర్మెట నుంచి 16 మొత్తం 168 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరంలో నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి 70 మంది అక్కినపల్లి మోడల్ స్కూల్ నుంచి 75 మంది విద్యార్థులు మొత్తం 145 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు సకాలంలో ఉదయం 8 గంటల లోపు పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని విద్యారులకు సూచించారు

# మొదటి జన్మదిన వేడుకలో పాల్గొన్న పట్లోల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 26:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ యువ నాయకులు శ్రీకాంత్ పాటిల్ కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన పట్లోల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు .
వారి వెంట నారాయణఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు. బోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు. షాదుల్ సాబ్ మాజీ ఎంపీపీ . శంకర్ సెట్ .గుండెరావ్ పాటిల్.కాశినాథ్




సెట్.పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ.సంజీవ్ పాటిల్ .అంజిరెడ్డి పిఏసిఎస్ వైస్ చేర్మెన్. ఆరిఫ్. ఫరూక్. కృష్ణారెడ్డి. వెంకట్ నాయక్ .రాజు .హన్మ రెడ్డి. మోహన్ రెడ్డి. పండరి రెడ్డి . వీర రెడ్డి . ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆపన్న హస్తం


**వెలుతురు న్యూస్: రామన్నపేట యాదాద్రి భువనగిరి జిల్లా**
రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ఆవనగంటి పిచ్చయ్య (75) అనారోగ్యంతో మరణించారు, వారి యొక్క కుటుంబ సభ్యులకు గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల



మహేందర్ రెడ్డి తరఫున వారి తండ్రి ఎడ్ల సుదర్శన్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా నేనున్నానంటూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఎడ్ల మహేందర్ రెడ్డి తన వంతు సహాయం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పున్న వెంకటేశం కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, వనం సత్తయ్య, ఎడ్ల కృష్ణారెడ్డి, కర్రె రమేష్,నకిరేకంటి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా తంగెళ్ల సత్తయ్య

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా తంగెళ్ల సత్తయ్యను ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా తంగళ్ళ సత్తయ్య మాట్లాడుతూ నాపై నమ్మకం వుండి నాకు పదవి బాధ్యత ఇచ్చినందుకు నా వంతుగా బిజెపి పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని రాష్ట్రంలో దేశంలో బిజెపి చేపడుతున్న పథకాలను గ్రామ గ్రామానికి వివరిస్తానని అన్నారు .మరోసారి మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయం అన్నారు ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరారెడ్డి , సురపల్లి శివాజీ, బచనగొని దేవేందర్ , నారాయణపురం మండల నాయకులకు ధన్యవాదములు.







# రొయ్యల స్పెషల్స్

## చింతచిగురు రొయ్యల కూర

**కావల్సినవి:**
చింత చిగురు కప్పు, కాస్త పెద్ద రొయ్యలు పావుకిలో, ధనియాల పొడి చెంచా, జీలకర్రపొడి అరచెంచా, ఉల్లిపాయ ఒకటి, కొత్తిమీర కట్ట, వెల్లుల్లి రేకలు ఐదారు, నూనె మూడు టేబుల్‌స్పూన్లు, గసగసాల పొడి చెంచా, దాల్చిన చెక్కపొడి అరచెంచా, అల్లం వెల్లులి పేస్టు చెంచా, పసుపు చిటికెడు, ఉప్పు తగినంత, పచ్చిమిర్చి ఐదు, కారం చెంచా.



**తయారీ:**
ముందుగా రొయ్యలని శుభ్రం చేసి పెట్టుకుని అందులో పసుపూ, కొద్దిగా ఉప్పూ, సగం అల్లంవెల్లుల్లి పేస్టు వేసి వాటికి పట్టేట్టుగా కలిపి పెట్టుకోవాలి. ఇప్పుడు కడాయిలో నూనె వేసి అది వేడెక్కాక తరిగిన ఉల్లిపాయముక్కలూ, పచ్చిమిర్చీ వేసి దోరగా వేయించుకోవాలి. ఉల్లిపాయ ముక్కలు వేగాక అందులో రొయ్యలు కూడా వేయాలి. పచ్చివాసన పోయేవరకూ వేయించి అప్పుడు మూత పెట్టి మరికాస్త సేపు మగ్గనివ్వాలి. ఇప్పుడు చింతచిగురుని అరచేతుల్లో వేసి బాగా నలిపితే పొడిలా తయారవుతుంది. దీన్ని రొయ్యల్లో వేసి మిగిలిన అల్లంవెల్లుల్లి పేస్టూ, వెల్లుల్లిరేకలూ చేర్చాలి. తర్వాత ఉప్పూ, కారం, గసగసాలపొడీ, జీలకర్రపొడి, దాల్చిన చెక్కపొడి, ధనియాలపొడి వేసుకోవాలి. అవన్నీ వేసి బాగా కలిపిన తర్వాత కాసిని నీళ్లు పోసి మూతపెట్టేయాలి. ఇందులో ప్రత్యేకించి మసాలా వేయాల్సిన అవసరం లేదు. కూర దగ్గరకు వచ్చిన తర్వాత దింపేసి, కొత్తిమీరతో అలంకరిస్తే చాలు.

## గోంగూరతో రొయ్యల కూర

**కావలసినవి:**
రొయ్యలు: పావుకిలో, గోంగూర: 4 కట్టలు(సన్నవి), పచ్చిమిర్చి: 15, ఉల్లిపాయలు: రెండు, ఎండుకొబ్బరి పొడి: టీస్పూను, అల్లంవెల్లుల్లి: 2 టీస్పూన్లు, గరం మసాలా : టీస్పూను, కారం: టీస్పూను, పసుపు: అరటీస్పూను, కొత్తిమీర తురుము: టేబుల్‌స్పూను, ఉప్పు: తగినంత, నూనె: 4 టేబుల్‌స్పూన్లు,

**తయారుచేసే విధానం:**
బాణలిలో గోంగూర, సన్నగా చీల్చిన పచ్చిమిర్చి, ఉప్పు వేసి వేయించాలి. తరవాత మిక్సీలో వేసి ముద్దలా చేయాలి. మరో బాణలిలో నూనె వేసి కాగాక ఉల్లిముక్కలు వేసి వేగాక రొయ్యలు వేసి ఓ నిమిషం ఉడికించాలి. రొయ్యల్లోంచే నీరు వస్తుంది. ఉప్పు, కారం, పసుపు, అల్లంవెల్లుల్లి ముద్ద వేసి బాగా కలపాలి. నీరు సరిపోదు అనుకుంటే కొద్దిగా పోసి ఉడికించాలి. రొయ్యలు ఉడికిన తరవాత ఎండుకొబ్బరి, గరంమసాలా, కొత్తిమీర తురుము, గోంగూర ముద్ద వేసి బాగా కలిపి నూనె తేలేవరకూ ఉడికించి దించాలి.



## ప్రాన్స్ సాంబార్ మసాలా

**కావల్సినవి:**
నూనె నాలుగుటేబుల్‌స్పూన్లు, ఉల్లిపాయలు నాలుగు, కొబ్బరి తురుము పావుకప్పు, వెల్లుల్లి ముద్ద టేబుల్‌స్పూను, టొమాటోలు ఆరు, జీలకర్రపొడి చెంచా, పసుపు చిటికెడు, కారం చెంచా,సాంబార్ మసాలా చెంచా, నీళ్లు కప్పు, వెనిగర్ చెంచా, చక్కెర టేబుల్‌స్పూను, కొత్తిమీర కట్ట, ఉప్పు తగినంత.



**తయారీ:**
ముందుగా బాణలిలో నూనె వేడిచేసి ఉల్లిపాయ ముక్కలు వేయించాలి. అవి వేగాక వెల్లుల్లి ముద్ద వేయాలి. రెండు నిమిషాల తరవాత కొబ్బరి ముద్ద వేయించాలి. కొబ్బరి పచ్చివాసన పోయాక కాసిని నీళ్లు చల్లాలి. అందులో టొమాటో ముక్కలూ, తగినంత ఉప్పూ, జీలకర్రపొడి, పసుపు, కారం, సాంబార్ మసాలా వేసేయాలి. కొన్ని నిమిషాలకు ఇది గ్రేవీలా తయారవుతుంది. అప్పుడు శుభ్రం చేసిన రొయ్యలూ, నీళ్లూ, చక్కెరా, వెనిగర్ వేసి బాగా కలపాలి. రొయ్యలు ఉడికి ఇది గ్రేవీలా తయారయ్యాక కొత్తిమీర చల్లి దింపేస్తే సరిపోతుంది.

## రొయ్యల కిచిడీ


**కావల్సినవి:**
శుభ్రం చేసి, కారం, ఉప్పు పట్టించిన రొయ్యలు కప్పు, పసుపు అరచెంచా, సాంబార్ పొడి చెంచా, పచ్చిమిర్చి తరుగు చెంచా, అల్లం వెల్లుల్లి పేస్టు చెంచా, ఉప్పు తగినంత, కరివేపాకు రెబ్బలు రెండు, టొమాటో, బంగాళాదుంప ఒక్కోటి చొప్పున, కొబ్బరితురుము రెండు చెంచాలు, ఉల్లిపాయలు రెండు, బియ్యం రెండుకప్పులు, నానబెట్టిన పెసరపప్పు టేబుల్‌స్పూను, మినప్పప్పు టేబుల్‌స్పూను(నానబెట్టుకోవాలి), నెయ్యి రెండు టేబుల్‌స్పూన్లు.



**తయారీ:**
కుక్కర్‌ని పొయ్యిమీద పెట్టి నెయ్యి వేయాలి. అది కరిగాక ఉల్లిపాయముక్కలు వేయించాలి. అవి వేగాక పచ్చిమిర్చి తరుగూ, అల్లంవెల్లుల్లి ముద్ద, టొమాటో ముక్కలూ, కరివేపాకు రెబ్బలూ, కొబ్బరితురుమూ, బంగాళాదుంప ముక్కలూ, రొయ్యలు వేయాలి. రొయ్యలు కొద్దిగా వేగాయనుకున్నాక కడిగిన బియ్యం, పెసరపప్పు, మినప్పప్పు, తగినంత ఉప్పూ, పసుపూ, సాంబార్‌పొడి, నాలుగున్నర కప్పుల నీళ్లు పోసి మూత పెట్టేయాలి. మూడు కూతలు వచ్చాక దింపేస్తే చాలు.

# వంటకు నియమాలున్నాయి

- స్త్రీలు వంటచేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకొంటే ఇంటిలోని వారంతా ఆరోగ్యంగా ఉంటారు.
- పప్పుదినుసుల్ని, కూరగాయల్ని వాడేదానికి ముందు, ఉడికించిన తర్వాత సరైన పద్ధతులు పాటించి పోషక పదార్థాలు నష్టపోకుండా జాగ్రత్త పడాలి.
- వంట చేయబోయే ముందు చేతుల్ని శుభ్రంగా కడుక్కోవాలి. చేతిని తుడుచుకోడానికి మంచిగుడ్డ కాని నాప్‌కిన్ గాని వాడాలి.
- కూరలు తరగటానికి ఉపయోగించే చాకు, కత్తిపీట వంటి వాటిని కడిగిన తర్వాతే వాడాలి.
- ఆకుకూరలనూ, కాయగూరలనూ కూడా తరిగే ముందు కడగాలి.చి వంట పాత్రలను మంచినీటితో కడిగిన తర్వాతే వాటిని వాడాలి.



- పదార్థాలని ఉడికించేటప్పుడు వాటికి తగినన్ని నీళ్ళు మాత్రమే పోయాలి. ఎక్కువ నీళ్ళు పోస్తే దాంట్లోని పోషకాలు నశిస్తాయి.
- ఆవిరి మీద ఉడికించిన (లేక కుక్కరులో వండిన) పదార్థాల్లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయి.
- పదార్థాల్ని ఏవిధంగా ఉడకబెట్టినా వాటిపై తప్పక మూతలు ఉండాలి.
- ఆకు కూరలలో గడ్డి, పీచు మొదలైనవి లేకుండా చూడాలి. ఒక్కొక్క సారి ఆకుల వెనుక వైపున పురుగు గుడ్లు కూడా ఉంటాయి. అందుకే వాటిని చాలా జాగ్రత్తగా కడగాలి.
- వంటయింట్లోకి గాలి, వెలుతురు బాగారావాలి. తలుపు లెప్పుడూ మూసి ఉంచకండి. మూసి ఉంచినట్లైతే ఒక విధమైన వాసన వస్తుంది. బొద్దింకలు, సాలీళ్ళు మొదలైన క్రిములెన్నో చేరతాయి.
- వంట ఇంటిలో తడి బూజులు లేకుండా చూసుకోవాలి.
- కిచెన్‌లో రాత్రి పూట ఒక చిన్న బల్బును వేసి ఉంచితే బొద్దింకలు, పురుగులు చేరవు.
- పప్పులు కడిగిన నీళ్ళు, కూరలు ఉడికించిన నీళ్ళు సింక్‌లో పోస్తే వెంటనే మంచినీరు పోసి కడగాలి. తర్వాత కొద్దిగా డెటాల్ నీళ్ళను గాని, ఫినాయిల్ కలిపిన నీళ్ళుగాని పోస్తే మురికి వాసన ఉండదు.
- కిచెన్‌లో వంటచేసే చోటును (లేదా స్టౌ పెట్టే గట్టును) సింక్‌ను తరచుగా డెటాల్‌తో కడుగుతుండాలి.
- ఒక అరబకెట్ నీళ్ళలో 2, 3 చుక్కలు డెటాల్ వేస్తే చాలు. ఫినాయిల్ వాసన కిట్టనివారికి ఇది మంచిది.
- కూరలు తరిగేటప్పుడు వచ్చిన పై పొట్టు (లేక పెచ్చులు) ఆకుకూరల మొదళ్ళు వెంటనే తీసుకెళ్ళి డస్ట్‌బిన్‌లో వేస్తుండాలి.
- వెట్‌గ్రైండర్, మిక్సీజార్‌లను వాడిన వెంటనే కడిగి శుభ్రపరచాలి.
- సింక్‌లో కలరాఉండలు వేసి ఉంచితే పురుగులు,బొద్దింకలు రావు.
- మీ పెంపుడు జంతువుల్ని ఎప్పుడూ వంటగదిలోకి రానీయకండి. గ్యాస్ స్టవ్ గురించి జాగ్రత్తలుచి గ్యాస్ స్టవ్‌ని నేలకు రెండున్నర అడుగుల ఎత్తైన బల్లపై గాని అరుగుపై గాని పెట్టి ఉంచాలి.చి స్టవ్‌కు క్రిందుగా రెండు అడుగుల దూరంలో సిలెండర్ అమర్చుకోవాలి.
- సిలెండర్‌ను ఎప్పుడూ నిటారుగా నిలబెట్టే ఉంచాలి. అంతేగాని ఏటవాలుగా గాని , అడ్డంగా గాని పెట్టకూడదు.
- గ్యాస్ స్టవ్‌ని లైటర్‌తోనే వెలిగించడం మంచిది. అగ్గి పెట్టెవద్దు.
- గ్యాస్ స్టవ్ దగ్గర్లో పెట్రోలు, కిర్సనాయిల్ లాంటి మండే పదార్థాలేమీ ఉండకూడదు. కొద్దిపాటి వేడికే అవి అంటుకొంటాయి. కనుక చాలా ప్రమాదం.
- స్టవ్ బర్నర్ స్విచ్‌లను కట్టివేసి రెగ్యులేటర్ కూడా కట్టివేయాలి. అప్పుడు గ్యాస్ లీకేజీకి అవకాశం ఉండదు.
- మీరు వంటిల్లు తెరిచేసరికి గ్యాస్ వాసన వస్తోంటే అగ్గిపుల్ల వెలిగించడం, లైట్ స్విచ్ వేయడం చేయకండి. కిటికీలూ, తలుపులూ అన్నీ తెరచి మెకానిక్ ను పిలవండి. – గ్యాస్ స్టవ్ వెలిగించమనో, ఆర్పివేయమనో పిల్లలని పురమాయించకండి. అసలు పిల్లల్ని స్టవ్ సమీపంలోకే రానివ్వవద్దు. – వంటచేసేటప్పుడు ఎప్పుడూ కాటన్ బట్టలే ధరించండి. – గ్యాస్ స్టవ్ మీదనుండి పాత్రలను, మూకుడు, మొదలైన వాటిని దింపడానికి పట్టకారు ఉపయోగించండి.

# తాపాన్ని తగ్గించే ఫ్రూట్ యోగర్ట్

ఎండలు మండిపోతున్నాయ్. అలా అరగంట బయటికి వెళ్లొస్తే చాలు... ఒంట్లో సగం నీరు బయటికిపోతున్నట్టే అనిపిస్తుంది. అందుకే సమ్మర్ సీజన్లో తీసుకోవాల్సిన ఆహారం వేరే ఉంటుంది. ఒంటికి చల్లదనాన్ని అందించే ఆహారాన్ని తీసుకోవాలి. ఇదిగో ఈ ఫ్రూట్ యోగర్ట్ చేసుకుని తినండి.

**కావాల్సిన పదార్థాలు**
పుచ్చాకయ ముక్కలు రెండు కప్పులు, పెరుగు (చిక్కనిది) ఒక కప్పు, చక్కెర రెండు టీస్పూనులు, తేనె ఒక టేబుల్ స్పూను, కండెన్స్ డ్ మిల్క్ క్రీమ్ రెండు టీస్పూనులు, నిమ్మరసం అర టీస్పూను

**తయారుచేసే విధానం:**
పుచ్చకాయల గింజలు తీసేసి ముక్కలు కోసుకోవాలి. మరీ చిన్నవి, పెద్దవి కాకుండా మీడియం సైజులో ఉండాలి ముక్కలు. వాటిని ప్లాస్టిక్ కవర్ లో వేసి డీఫ్ ఫ్రిజ్ లో రాత్రంతా పెట్టాలి. అవి మంచుముక్కల్లా ఫ్రీజ్ అవుతాయి. ఇప్పుడు మిక్సీ గిన్నెలో ఈ పుచ్చకాయ ముక్కలు, పంచదార, మిల్క్ క్రీమ్, పంచదార, నిమ్మరసం వేసి బాగా తిప్పాలి. మెత్తటి పేస్టులా అవుతుంది. దీనిని తీసి ఒక గిన్నెలో వేసి డీఫ్రీజ్ లో గంటసేపు ఉంచాలి. ఆతరువాత మళ్లీ బయటికి తీసి మిక్సీలో వేయాలి. ఆ పేస్టు ఇంకా మృదువుగా అవుతుంది. దానిని గిన్నెలో వేసి మళ్లీ డీప్ ఫ్రిజ్ లో పెట్టాలి. ఇలా రెండు మూడు సార్లు ఫ్రిజ్ లో పెట్టి తీసి, మిక్సీ వేసి ఇలా చేస్తుంటే అది ఐస్ క్రీములా తయారవుతుంది. అంతే ఫ్రూట్ యోగర్ట్ సిద్ధమైనట్టే. దానిలో చిన్న పండ్ల ముక్కలు వేసుకుని తింటే భలే టేస్టీగా ఉంటుంది.



# 'కందిపొడి' రుచికి ఫిదా అవ్వాల్సిందే..!

తినడానికి ఎన్ని రకాల పదార్థాలున్నా... వాటిలో కొన్నింటిని తింటే మాత్రం మళ్లీ మళ్లీ తినాలనే అనుభూతి కలుగుతూ ఉంటుంది. ఆ కోవకు చెందిందే మన తెలుగు వంటకం 'కంది పొడి'. ప్రతి ఒక్కరు ఎంతో ఆస్వాదిస్తూ తినగలిగే వాటిల్లో ఇదీ ఒకటి. వేడివేడి అన్నంలో కందిపొడి కలిపి అందులో కాస్త నెయ్యివేసి తింటే ఆ రుచి వర్ణించలేనిది.... మరెందుకు ఆలస్యం 'ఆంధ్ర స్పెషల్ కంది పొడి'ని వెంటనే చేసేద్దాం...

కందిపొడి తయారీకి కావాల్సిన పదార్థాలు...
కందిపప్పు కప్పు, పుట్నాల పప్పు కప్పు, మిరపకాయలు 10 నుంచి 12, జీలకర్ర 3 టీ స్పూన్లు, మెంతులు అర స్పూను, వెల్లుల్లి 10, ఉప్పు సరిపడినంత, కరివేపాకు సరిపడినంత, ఇంగువ కొంచెం.

**తయారీ విధానం...**

* పొయ్యిమీద బాణలి పెట్టి మొదట కందిపప్పును, కాసేపటి తర్వాత పుట్నాల పప్పును వేసి చక్కగా వేయించి పక్కన పెట్టుకోవాలి.

* బాణలిలో స్పూన్ నూనె వేసి..అందులో జీలకర్ర, ఎండుమిర్చి, మెంతులు, కరివేపాకు.. చివరగా వెల్లుల్లి వేసి వేయించుకోవాలి. సన్నని మంట మీద మాత్రమే వేయించుకోవాలి. మాడిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలి.

* బాగా వేగాక ఈ మిశ్రమాన్ని మిక్సీ జార్‌లో వేసి..సరిపడా ఉప్పు, కొంచెం ఇంగువ వేసి మరీ మెత్తగా కాకుండా మిక్సీ చేసుకోవాలి.

* తర్వాత ఈ మిశ్రమానికి వేయించుకుని పెట్టుకున్న కందిపప్పు, పుట్నాల పప్పు జతచేసి పొడిగా అయ్యేవరకు మిక్సీ చేసుకోవాలి.

* కందిపప్పుతోపాటు, కందులు కూడా కలిపి వాడితే మరింత రుచిని ఆస్వాదిస్తారు.





* ఈ పొడిని ఇడ్లీతోపాటు ఇతర టిఫిన్లతో కలిపి తింటే చాలా రుచిగా ఉంటుంది.

గమనిక: కందులు, మెంతులు అదనపు రుచికోసం వినియోగించవచ్చు.


**కందిపొడి అన్నం...**
బాణలిలో రెండు లేదా మూడు స్పూన్ల నెయ్యివేసి, అందులో కరివేపాకు వేసి వేయించుకోవాలి. తర్వాత పైన తయారు చేసి పెట్టుకున్న కందిపొడిని నెయ్యిలో వేసి బాగా కలపాలి. తర్వాత అన్నం వేసుకుని కందిపొడి సరిగా కలిసేవరకు కలుపుకోవాలి. పొయ్యి ఆర్పివేసి... కొద్ది సేపటి తర్వాత తింటే రుచికరమైన కందిపొడి అన్నం తిన్న అనుభూతి మీ సొంతం.

## జీవో 317పై రెండు నెలల్లో

# సబ్ కమిటీ నివేదిక సమర్పించాలి

### పాత పెన్షన్ విధానం అమలు చేయాలి : ఎస్టీయూటీయస్ డిమాండ్

**హనుమకొండ,ఫిబ్రవరి26(వెలుతురు):** ఉపాధ్యాయ, ఉద్యోగులకు శాపంగా మారిన 317 జీవో పై నియమించిన ముగ్గురు మంత్రులతో కూడిన సబ్ కమిటీ నివేదికను రెండు నెలల్లో ప్రభుత్వానికి నివేదించాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం. పర్వత్ రెడ్డి, జి. సదానందం గౌడ్ లు అన్నారు. హనుమకొండ ఎస్టీయూ భవన్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రథమ కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం సబ్ కమిటీ నియమించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. వెంటనే అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించాలని కోరారు. న్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పార్లమెంట్ ఎన్నికలకు ముందే అఖా విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, మధ్యంతరంగా నిలిచిపోయిన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల పక్రియ ను కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. లోక్ సభ ఎన్నికల కోడ్ రాక ముందే మూడు పెండింగ్ డిఏలు మజూరు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా వాలంటీర్లు, పాఠశాల పారిశుధ్య కార్మికులను



నియమించాలని కోరారు. ఎస్టీయూ చేసిన ప్రాతినిధ్యం మేరకు ఎస్సీఆర్టీ లో అక్రమ డిప్యూటేషన్లు రద్దయ్యాయని, ముమ్ముందు పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని కోరారు. ఎంఈవో, డిప్యూటీ ఈవో, డైట్ లెక్చరర్ ఖాళీ పోస్టులను వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. ట్రెజరీలలో పెండింగు లో ఉన్న వివిధ రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ప్రీమియంతో కూడిన హెల్త్ కార్డులు జారీ చేసి, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.యిడెడ్ పాఠశాలలను ప్రభుత్వంలో విలీనం చేసి నియామకాలు చేపట్టాలని కోరారు. మావేశంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య సంఘ మాస పత్రిక సంపాదకులు ప్రసాద్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి. రవి, జుట్టు గజేందర్,ఎం. రంగా రావు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు ఏవి. సుధాకర్, మీర్ మహ్మద్ అలీ, రాష్ట్ర కార్యదర్శి ఆర్ సుధాకర్ రెడ్డి, ఏఐఎస్ టీఎఫ్ జాతీయ మహిళా ఉపాధ్యక్షులు వీరమణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పాల్గొన్నారు.

# నేడు వైకాపా కీలక సమావేశం

### పార్టీ శ్రేణులకు ఎన్నికల సన్నద్ధతపై దిశానిర్దేశం

### శ్రేణులను ఉద్దేశించిన ప్రసంగించనున్న జగన్

**అమరావతి,ఫిబ్రవరి26(వెలుతురు):** ఎన్నికల వేళ ఇప్పటికే సిద్ధం సభలతో దూసుకెళ్తున్న సిఎం జగన్, పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు నిర్ణయించారు. ఈ మేరకు నేడు వారితో భేటీ కానున్నారు. రాష్ట్ర వ్యప్తంగా ఉన్న 2200 మంది వైసీపీ నేతలలో మంగళవారం మంగళగిరి సికే కన్వేన్షన్ సెంటర్‌లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఎన్నికలకు ముందర క్షేత్రస్థాయి కేడర్‌తో ఆఖరి సమావేశం నిర్వహించేందుకు అధికారపక్షం వైఎస్సార్‌సీపీ సిద్ధం అయ్యింది. మండల, బూత్ లెవల్‌లో పని చేసే పార్టీ శ్రేణితో పాటు అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు(కొత్త–పాత ఇన్‌ఛార్జిలు) ఈ సమావేశంలో పాల్గొననున్నారు. రేపటి కీలక సమావేశంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు, రీజనల్ కో ఆర్డినేటర్‌లతో ముఖ్యమంత్రి సమావేశం అవనున్నారు. అసెంబ్లీ పరిశీలకులు, జేసీఎస్ కో ఆర్డినేటర్‌లు,



మండల పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ అసెంబ్లీ, మండల ఇంచార్జ్‌లతోనూ సమావేశంకానున్నారు. ఎన్నికల నిర్వహణ, కార్యాచరణకు సంభందించి ఈ సమావేశంలో నేతకు సీఎం జగన్ దిశానిర్దేశం చేయనున్నారు. నియోజకవర్గం నుంచి 10 నుంచి 12 మంది బూత్ ఆర్గ నైజర్లకు ఆహ్వానం వెళ్లింది. సీఎం జగన్‌తో సమావేశం అనంతరం ఐప్యాక్ టీంతో ప్రత్యేక శిక్షణ ఉండనుంది. చాలా కాలం తరువాత సీఎం స్వయంగా నాయకులతో ఇంటరాక్ట్ అయ్యే సమావేశం ఇది. దీంతో సీటు మారిన, సీటు చిరిగిన ఎమ్మెల్యేలు అసంతృప్త స్వరాలు వినిపించకుండా జాగ్రత్తలు పడే అవకాశం ఉంది. అలాంటి వారిని బుజ్జగించేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. గత రెండు రోజులుగా వైసీపీ పూర్తిస్థాయి జాబితాపైనా సీఎం కసరత్తు చేపట్టినట్లు తెలుస్తోంది. కసరత్తు తుదిదశకు చేరుకోవడంతో వారం పదిరోజుల్లో మొత్తం జాబితా వెల్లడికి సన్నాహకాలు జరుగుతున్నాయి. సజ్జల మీడియాతో మాట్లాడుతూ.. ఈ సమావేశంలో.. ఎన్నికల్లో ఎలా పని చేయాలో కేడర్‌కు సీఎం జగన్ దిశానిర్దేశర చేస్తారని అన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ఎప్పుడూ వైఎస్సార్‌సీపీ ప్రజల్లోనే ఉంది. ఎన్నికల కోసం గట్టి టీమ్‌ను సిద్ధం చేసుకున్నాం. కానీ, టీడీపీ–జనసేన అతుకుల బొంతగా ఉంది. ఆ రెండు పార్టీల్లోని అసంతృప్తులు మా పార్టీలోకి వస్తామంటున్నారు. అవకాశం ఉన్న చోట వాళ్లను చేర్చుకునే అంశం పరిశీలిస్తాం అని సజ్జల పేర్కొన్నారు.

# మోడీ, అమిత్‌షాల ముద్దుబిడ్డ కెసిఆర్

### అందుకే అవినీతి కేసులు చెల్లుచీటి

### ఇండియా కూటమి నేతలు టార్గెట్‌గా కేసులు

### కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్

**హైదరాబాద్,ఫిబ్రవరి26(వెలుతురు):** ఇండియా కూటమిని విచ్ఛిన్నం చేసేందుకే బీజేపీ ప్రయత్నాలు చేస్తుందని కాంగ్రెస్ అధికార ప్రతినిధిఅద్దంకి దయాకర్ అన్నారు. అందుకే కూటమి నేతలపై కేసులు పెడుతున్నారని అన్నారు. కెసిఆర్‌పై పదేళ్లలో ఒక్క కేసు పెట్టలేదన్నారు. కవిత కేసు కూడా కేవలం ఐ వాష్ లాంటిదన్నారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రానికి సీఎంగా రేవంత్ రెడ్డి సరైనోడని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ముద్దుబిడ్డ మాజీ సీఎం కేసీఆర్ అని ఆరోపించారు. కాంగ్రెస్, ఇండియా కూటమికి మద్దతిచ్చే పార్టీల నేతలే టార్గెట్‌గా మోదీ ప్రభుత్వం దాడులకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఉద్ధవ్ ఠాక్రే, హేమంత్ సోరెన్, ఎన్సీపీ, విపక్ష నేతలే టార్గెట్‌గా బీజేపీ దాడులు చేస్తోందని మండిపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ కట్టి అసెంబ్లీ ఎన్నికల్లో నష్టపోయిందని అన్నారు. బీఆర్ఎస్‌ను బెదిరించేందుకే ఎమ్మెల్సీ కవిత లిక్కర్



స్కాంను సాకుగా వాడుకుంటున్నారని అన్నారు. లిక్కర్ స్కాంలో మొదట వేటు వేయాల్సింది లెఫ్టినెంట్ గవర్నర్ పైనే అని చెప్పారు. లెఫ్టినెంట్ గవర్నర్‌ను కాపాడింది ఎవరు? ఆయనను ఎందుకు అరెస్ట్ చేయలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న కారణంగానే కేజీవ్రాల్‌ను అరెస్ట్ చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. లీడర్ లేని పార్టీగా బీఆర్ఎస్ తయారైందని చెప్పారు. కేసీఆర్‌కు అనుకూలంగా ఉండే కిషన్ రెడ్డిని తెలంగాణ అధ్యక్షుడిగా నియమించారని చెప్పారు. బిజీగా ఉన్నానని చెబితే కవితకు ఢిల్లీ లిక్కర్ స్కాం నుంచి మినహాయింపు ఇచ్చినట్లు, హేమంత్ సోరెన్, సోనియా గాంధీ లాంటి మిగతా నాయకులకు ఎందుకు ఇవ్వరు? అని నిలదీశారు. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన అవినీతిని కాపాడింది బీజేపీనేనని చెప్పారు. అవినీతి పరులను ఎవరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. కాళేశ్వరం అనుమతులు ఇచ్చిన వారిని కూడా వదలమని మందలించారు. తెలుగు రాష్ట్రాలకు బీజేపీ చేసిందేం లేదన్నారు. కాంగ్రెస్ వైపు ప్రజలున్నారని.. బీజేపీకి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తన భవిష్యత్తు ఏఐసీసీ అధిష్ఠానం, సీఎం, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేతుల్లో ఉందని తెలిపారు. కాంగ్రెస్ తనను ఒక అస్త్రంగా వాడుకుంటుందేమోనని.. తనకు మంచి అవకాశం వచ్చే ఛాన్స్ ఉందని అద్దంకి దయాకర్ అన్నారు.

# ఖమ్మం నుంచే పోటీ చేస్తా...

### గత ఎన్నికల్లో నాకు అన్యాయం చేశారు

### కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ ప్రకటన

**హైదరాబాద్,ఫిబ్రవరి26(వెలుతురు):** రాష్ట్ర కాంగ్రెస్‌లో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఎంపీ టికెట్ల కోసం చాలా మంది నాయకులు పోటీ పడుతున్నారు. ఆయా ఎంపీ నియోజకవర్గాల్లో ఆశావహులు టికెట్ దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మహబూబ్‌నగర్ ఎంపీ స్థానం నుంచి వంశీచంద్ రెడ్డి పోటీ చేస్తారని సీఎం రేవంత్ ఇటీవలే ప్రకటించారు. దీంతో ఏ స్థానానికి ఎవర్నీ ప్రకటిస్తారనేది కాంగ్రెస్ పార్టీలో చర్చానీయాంశంగా మారింది. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి హనుమంతరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం ఎంపీగా పోటీ చేసి తీరుతాను అని వీహెచ్ తేల్చి చెప్పారు. ఖమ్మంలో చాలా సంవత్సరాలుగా పని చేస్తున్నాను. ఖమ్మం ప్రజలకు జరిగిన ప్రతి అన్యాయంపై పోరాడాను. ఖమ్మం నుంచి పోటీ చేయాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. కాంగ్రెస్ కోసం తన కంటే ఎక్కువ కష్టపడ్డ వాళ్లు ఉన్నారా..? సీఎం రేవంత్ రెడ్డిపై తనకు నమ్మకం ఉంది. కొత్తవాళ్లు టికెట్లు అడిగితే తన లాంటి సీనియర్ల పరిస్థితి ఏంటీ..? గత ఎన్నికల్లో కూడా తనకు



అన్యాయం జరిగిందని వీహెచ్ ఆవేదన వ్యక్తం చేశారు. నేను ఎంతో మంది నాయకులను తయారు చేశాను. చిన్న వయసులో ఉన్నానని నాకు సీఏం పదవి ఇవ్వకుండా పక్కన పెట్టారు. రేవంత్‌కు నేను సపోర్ట్ చేశాను. ఇకపై కూడా చేస్తాను' అని ఆయన అన్నారు. మోదీకి సముద్రం లోపలికి వెళ్లి పూజలు చేయడానికి టైం ఉంది కానీ మణిపూర్ వెళ్ళడానికి టైం లేదని విమర్శించారు. ఏం ఉద్దరించారని సంకల్ప యాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు. రాముడ్ని తామే పుట్టించామని సెంటిమెంట్ రెచ్చగొడుతున్నారన్నారు. దేవుడి పేరుపై ఓట్లు సంపాదించాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బీజేపీ నేతలు భాష మార్చుకోవాలని హితవుపలికారు. ఇప్పటికైనా ప్రధాని మణిపూర్ వెళ్ళాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీని గుడికి రానివ్వడం లేదు. గుడులు మీ అయ్య జాగీర్లా? అంటూ వీహెచ్ విరుచుకుపడ్డారు. అయితే ఖమ్మం ఎంపీ టికెట్ కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నందిని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే తాను ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తానని సహచరులతో చెప్పినట్లు వార్తలు కూడా వచ్చాయి. ఆమెకు టికెట్ ఖరారు కావడంతోనే రేణుకా చౌదరిని రాజ్యసభకు నామినేట్ చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో వీహెచ్‌కు ఖమ్మం ఎంపీ టికెట్ వస్తుందో.. రాదో వేచి చూడాల్సిందే.

## ఓటమి భయంతోనే దాడులు

### ప్రభుత్వంపై అచ్చన్న విమర్శలు

**శ్రీకాకుళం,ఫిబ్రవరి26(వెలుతురు):** ఓటమి భయంతోనే వైసీపీ ప్రభుత్వం దాడులు, దౌర్జన్యాలకు తెగబడు తుందని తెలుగుదేశం ఏపీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.



సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.... పోలీసులు కూడా అధికార పార్టీకి కొమ్ము కాస్తూ వైసీపీ కార్యకర్తల్లాగా పనిచేస్తున్నారని చెప్పారు. పోలీసుల ముందే వైసీపీ రౌడీ మూకలు రెచ్చిపోయాయంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థమవుతుందని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో పత్రికలకు, జర్నలిస్టులకు, మీడియాకు స్వేచ్ఛ లేకుండా పోయిందని విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి చేస్తున్న అక్రమ పాలనకు ఫుల్ స్టాప్ పెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.



## దేశం యావత్తూ మోడీని కోరుకుంటోంది

### మరోమారు ప్రధానిగా మోడీ

### మీడియాతో ఈటెల రాజేందర్

**సిద్దిపేట,ఫిబ్రవరి26(వెలుతురు):** పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 17 సీట్లలో పోటీ చేసి 10 సీట్లకు పైగా గెలవాలన్న లక్ష్యంతో పనిచేస్తోందని, అందుకే బీజేపీ విజయ సంకల్ప యాత్ర ప్రారంభించామని ఆ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో బీజేపీ విజయ సంకల్ప యాత్రలో భాగంగా గజ్వేల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని.. కానీ ఇప్పటికీ ఒక్క హామీ కూడా నెరవెర్చ లేదన్నారు. గత ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలకు దొరకని సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి తన తరపున విన్నవిస్తున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రజలు పార్టీలకు అతీతంగా మోదీకే ఓటు వేస్తామని అంటున్నారన్నారు. దేశం సుభిక్షంగా ఆత్మ గౌరవంతో బ్రతకాలంటే మోదీ కే ఓటు వేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. 370 ఆర్టికల్, 500 సంవత్సరాలకు పైబడి కొట్లాడిన అయోధ్య కానీ, త్రిబుల్ తలాక్ రద్దు లాంటి ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నది మోదీ అని చెప్పుకొచ్చారు. ప్రపంచ చిత్ర పటంలో ఎదుగుతున్న దేశంగా ఉన్న భారత దేశాన్ని మోదీ ఎంతో గుర్తింపు తెచ్చారని పేర్కొన్నారు. కరోనా సమయంలో ఇతర దేశాలకు మందులు అందించిన ఘనత మోదీ దే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం తప్ప యే ఒక్క హామీ ని నెరవేర్చలేదని ఈటెల రాజేందర్ విమర్శించారు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో భారాస అధినేత కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారని భాజపా నేత ఈటల రాజేందర్ అన్నారు. లోకసభ ఎన్నికల్లో మాత్రం భాజపాకే ఓటేస్తామని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. మహిళల ఆత్మగౌరవం నిలబెట్టిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే. 10 లక్షల మంది మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నాం. మహిళలు, యువత అంతా కలిసి మోదీని మరోసారి గెలిపించుకోవాలనుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసినా కుంభకోణాలే. మోదీ నాయకత్వంలో ఎలాంటి మచ్చ లేకుండా భాజపా ప్రభుత్వం కొనసాగుతోందని ఈటల అన్నారు.

### తిరుమల సమస్యలను

## ప్రస్తావిస్తే వేటా

### రమణదీక్షితులు తొలగింపు అన్యాయం: లోకేశ్

**అమరావతి,ఫిబ్రవరి26(వెలుతురు):** తిరుమల ఆలయ గౌరవ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులుపై టీటీడీ వేటు వేయడంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందించారు.



నియంత పాలనలో నోరువిప్పడం నేరమే అంటూ విరుచుకుపడ్డారు. తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా వైసీపీ నాయకులు చేస్తున్న అకృత్యాలను బయటపెట్టిన ఆలయ గౌరవ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులుపై వేటు వేయడం దారుణమన్నారు. కొండపై వైసీపీ నేతలు, కొంతమంది అధికారులు కలిసి చేస్తున్న దారుణాల గురించి ఆ కలియుగ దైవమే రమణ దీక్షితులు నోటి నుండి భక్తులకు తెలిసేలా చేశారన్నారు. చేసిన తప్పులు, పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సింది పోయి రమణ దీక్షితులుపై కేసు పెట్టడం, అరెస్ట్ చెయ్యాలని చూడటం జగన్ అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. దేవుడి జోలికి వెళ్లిన వారు ఎవ్వరూ బాగుపడినట్టు చరిత్రలో లేదన్నారు. దైవంతో ఆటలోద్దు జగన్ అంటూ నారా లోకేష్ హెచ్చరించారు.

## రెండ్రోజుల్లో టిడిపిలో చేరుతా

### వైసిపి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

**విజయవాడ,ఫిబ్రవరి26(వెలుతురు):** తాను రెండ్రోజుల్లో టీడీపీలో చేరతానని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఐతవరంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మైలవరం నియోజకవర్గంలో కార్యకర్తలందరితో కలిసి చంద్రబాబు వద్దకు వెళ్తానని.. ఆయన సమక్షంలో టీడీపీలో చేరతానని స్పష్టం చేశారు. దేవినేని ఉమతో తనకు వ్యక్తిగత ద్వేషాలు లేవని.. టీడీపీ అధిష్టానం సమక్షంలో దేవినేనితో కలిసి అన్నీ మాట్లాడుకుంటామని అన్నారు. చంద్రబాబు, లోకేశ్ ను వ్యక్తిగతంగా



దూషించాలని జగన్ చెప్పారు. మైలవరం టికెట్ ఇస్తామంటూనే వ్యక్తిగత దూషణలు చేయమన్నారు. ఆ పార్టీలో ఉండలేక టీడీపీలో చేరుతున్నా. వైసీపీలో ప్రతిపక్షాలను దూషిస్తేనే మంత్రి పదవులు ఇస్తారనిఅంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగా, చాలాకాలంగా వసంత కృష్ణప్రసాద్ సొంత పార్టీపై అసంతృప్తిగా ఉన్నారు. ప్రభుత్వంపై కూడా పరోక్షంగా విమర్శలు చేస్తోన్న నేపథ్యంలో.. ఆయన స్థానంలో కొత్త వ్యక్తిని మైలవరం ఇంఛార్జీగా నియమిస్తూ వైసీపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది.



## ఎమ్మెల్యే వేముల వీరేశం తనయుడు వేముల విపుల్ జన్మదిన వేడుకలు

### సుభాష్ సెంటర్లో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు

**వెలుతురు న్యూస్: రామన్నపేట యాదాద్రి జిల్లా**
రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గారి తనయుడు వేముల విపుల్ జన్మదినం సందర్భంగా సుభాష్ సెంటర్లో కేకు కట్ చేసి కాంగ్రెస్ కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్,ఎంపిటిసి ఎండి రెహమాన్,వనం చంద్రశేఖర్,కోట సుధాకర్, మొహమ్మద్ కరీం,మహమ్మద్ ఖదీర్, మేడి శంకర్,లవణం సాయి,గంగాపురం శంకర్,కేశవదాసు ఉదయ్, మొహమ్మద్ అజార్,మోటే క్రాంతి,గొరిగ లింగస్వామి,బర్ల స్వామి,కృష్ణ,బుర్రి ఉపేందర్, వేముల విపుల్,అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన అనిల్ కుమార్ యాదవ్‌ని కలిసిన నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్

**నవాబుపేట్ (వెలుతురున్యూస్) :**
రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్‌ని నవాబుపేట్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సికింద్రాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకల్లు కలిశారు. ఈ సందర్భంగా నవాబుపేట మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్



మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈయనతోపాటు చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భానూరి ఉపేందర్ రెడ్డి నవాబుపేట్ మండల నాయకులు సాయి కుమార్,పాండురంగారెడ్డి చించల్ పేట గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## నవాబుపెట్ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఘనంగ జన్మదిన వేడుకలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పుట్టిరోజు సందర్భంగా (జే కే యం ఆర్ ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగ జన్మదిన వేడుకలు




జరుపుకోవడం జరిగింది.అలాగే కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని నిరుపేద విద్యార్థులకు చేక్ లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సారా జగన్,సోషల్ మీడియా కన్వీనర్ శివప్రభు, (జే కే యం ఆర్ ) సభ్యులు సంజీవులు,సీనియర్ నాయకులు నర్సింహచారీ, పాండురంగారెడ్డి,శ్రీధర్,విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీహరి, మణికంఠరెడ్డి,లక్ష్మణ్, నర్సింలు, కె.నర్సింలు, మణికంఠ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబమే ప్రథమ పాఠశాల

### - ఏ.జి.యం సతీష్

**కొత్తపేట వెలుతురు ఫిబ్రవరి 26:**
కుటుంబమే ప్రథమ పాఠశాల అని శ్రీచైతన్య పాఠశాల ఏ.జి.యం సతీష్ గారు అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాల నుంచి నేర్చుకున్నది మాత్రమే కాకుండా కుటుంబం నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. సోమవారం కొత్తపేట శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగాం లో భాగం గా ఫ్యామిలీ ఫెస్ట్ నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణప్రియ గారి ఆధర్వంలో విదార్థులు తమ తమ తల్లిదండ్రులకు పాదపూజ చేసారు. ముందు తరాలకు చక్కటి వినయవిధేయతలు క్రమశిక్షణ తో కూడిన సమాజాన్ని తయారు చేయడం ప్రతి కుటుంబం యొక్క బాధ్యత అని ఆర్ ఐ రవీందర్ రెడ్డి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ జితేందర్, పాఠశాల డీన్ రామశర్మ, సి.బ్యాచ్ ఇంచార్జి సోమయ్య, ప్రైమరీ ఇంచార్జి భాగ్యలక్ష్మి, ఏ.ఓ. గుణశేఖర్, ఉపాద్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్స్ కేసులో పురోగతి

### పలువురు ప్రముఖులపై కేసు నమోదు

**హైదరాబాద్,ఫిబ్రవరి26(వెలుతురు):**
రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్స్ కేసులో పురోగతి చోటు చేసుకుంది. డ్రగ్స్ పార్టీలో పాలు పంచుకున్న పదిమంది వీఐపీలపై కేసు నమోదు అయ్యింది. ఈ మేరకు ఎఫ్ఐఆర్‌లో కీలక విషయాలు వెలుగు చూశాయి. ఇద్దరు అమ్మాయిలతో పాటు మొత్తం 9 మందిపై కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది.వ్యాపారవేత్తలు గజ్జల వివేకానంద్, అబ్బాస్, కేదార్, సందీప్‌లు.. సెలబ్రిటీ శ్వేతతో పాటు లిశి, నీల్‌పైనా కేసు నమోదు అయినట్లు తెలుస్తోంది. అలాగే.. డ్రగ్స్ సేవించిన నిర్భయతో పాటు రఘు చరణ్‌పైనా పోలీసులు కేసు నమోదు చేశారు. అబ్బాస్ దగ్గర వివేకానంద డ్రగ్స్ కొనుగోలు చేసి.. తన స్నేహితులతో పార్టీ చేసుకున్నట్లు తేలింది. వీళ్లంతా కొకైన్ పేపర్‌లో చుట్టి డ్రగ్స్ తీసుకున్నట్లు గుర్తించినట్లు



ఎఫ్ఐఆర్‌లో పేర్కొని ఉంది. అంతేకాదు.. ఈ డ్రగ్స్ పార్టీలో మరికొంత మంది ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు చెబుతున్నారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి.. 'రాడిసన్ బ్ల్యూ హోటల్ పై స్పెషల్ ఆపరేషన్ టీం పోలీసులతో దాడి చేశాం. అక్కడ డ్రగ్స్ పార్టీ జరుగుతున్నట్లు సమాచారం రావడం తో సెర్చ్ చేశాం. అప్పటికే హోటల్ నుండి నిందితులు పరారయ్యారు. అప్పటికే అందించిన సమాచారంతో.. వివేకానంద ఇంటికి వెళ్ళాం. వివేకానంద మంజీర గ్రూప్ కి డైరెక్టర్ గా ఉన్నాడు. ఇంటికి వెళ్లిన సమయం లో పోలీసులకు విచారణకు సహకరించకుండా కొంత ఇబ్బంది పెట్టారు. వివేకానందను అదుపులోకి తీసుకొని డ్రగ్స్ టెస్ట్ చేశాం. వివేకా నంద తో పాటు నిర్భయ్ , కేదార్‌లకు పాజిటివ్ వచ్చింది. వివేక్ కు యూరిన్ టెస్ట్ చేయించాము, కొకైన్ తీసుకున్నట్లు రిపోర్ట్ వచ్చింది. మొత్తం ఈ పార్టీ లో 10 మంది ఉన్నట్లు గుర్తించాం. రాడిసన్ హోటల్ లో గతంలో పార్టీలు జరిగాయి. సయ్యద్ అబ్బాస్ అనే వ్యక్తి డ్రగ్స్ సప్లై చేస్తున్నట్లు గుర్తించాం. వివేకా నంద, నిర్భయ్ , కేదార్ పై కేసులు నమోదు చేశాం. డ్రగ్స్ ద్వారా సంపాదించిన ఆస్తులు ను కూడా మేము అటాచ్ చేస్తున్నాం అని సీపీ వెల్లడించారు.






# అధికారులంతా సమన్వయంతో పని చేయాలి

### - జిల్లా కలెక్టర్ శశాంక.

**రంగారెడ్డి జిల్లా ,(వెలుతురు):**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ పట్టణంలో మంగళవారం జరిగే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమంలో జిల్లా అధికారులంతా సమన్వయంతో పని చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు. ముఖ్యమంత్రి చేవెళ్ళ పర్యటన సందర్భంగా సోమవారం కలెక్టర్ శశాంక ఫరా ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జిల్లా అధికారులతో సమీక్షించారు. ముఖ్య మంత్రి మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు హెలికాప్టర్‌లో చేవెళ్ళ పట్టణానికి చేరుకుని హెలిప్యాడ్ నుంచి నేరుగా ఫరా ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చేరుకుని, ఆరు గ్యారంటీల అమలులో భాగంగా 200 యూనిట్లు వరకు ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్ ప్రారంభించే కార్యక్రమాలను పూర్తి చేసుకుని తిరిగి వెళ్ళే దాకా ఎవరెవరికి అప్పగించిన బాధ్యతలను వాళ్ళు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు. అవసరమైతే సోమ వారం రాత్రి వరకు స్టాల్స్ ను ఏర్పాటు చేసుకోవాలని డి ఆర్ డి ఏ అధికారులకు సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కలెక్టర్ శశాంక హెలిప్యాడ్, స్టేజ్ ఏర్పాటు, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో చేవెళ్ళ ఆర్డీఓ సాయిరాం, జెడ్పి సీఈవో కృష్ణ రెడ్డి, డిప్యూటీ సీఇఓ రంగరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణికి (82) ఫిర్యాదులు

**రంగారెడ్డి జిల్లా (వెలుతురు):**
ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమా వేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (82) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అద నపు కలెక్టర్ భూపాల్ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరి శీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలె క్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల వివరాలను నమోదుకై రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు.

రిజిస్టర్‌లో నమోదు చేయడం ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో ఎన్ని పరిష్కరిం చడం జరిగిందని, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని తెలుస్తుం దని తెలిపారు. ప్రజావాణికి వచ్చేటప్పుడు రిజిస్టర్ తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటీ అంటే పక్కా

### మాది మోడీ గ్యారెంటీ కాదు

### ఇందిరమ్మ అభయం ప్రకటనలో ఖర్గే

**అనంతపురం,ఫిబ్రవరి26(వెలుతురు):**
కాంగ్రెస్ గ్యారెంటీ అంటే పక్కా అని, మోడీ గ్యారెంటీలాగా కాదని ఏపీలో ఇందిరమ్మ అభయం పేరుతో మొదటి గ్యారెంటీను ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ. 5 వేలు ఇచ్చేలా గ్యారెంటీని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఏపీలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.5 వేలు ఇస్తామన్నారు. సోమవారం నాడు అనంతపురం పట్టణంలో ఏపీ పీసీసీ న్యాయ సాధన సభ పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించింది. ఈ సభలో మల్లికార్జున్ ఖర్గే, ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల, కాంగ్రెస్ ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.... తాను ఇక్కడకు వచ్చింది శ్రీమంతుల కోసం కాదని.. ఆంధ్ర రాష్ట్రంలోని పేదలకు ఒక పథకం గురించి చెప్పడానికి తాను వచ్చానని తెలిపారు. ఇందిరమ్మ 'అభయం' గ్యారెంటీ ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ గ్యారెంటీ ఇచ్చిందంటే అమలు చేసి తీరిందని స్పష్టం చేశారు. 'ఈ గ్యారెంటీ మా గుండెల్లో ఉంటుందని .. మీ గుండెల్లో కూడా ఉండాలి' అని చెప్పారు. వైఎస్సార్ హయాంలో నేరుగా ప్రధాని, సోనియాలతో మాట్లాడే వారని.. నేరుగా తలుపు తట్టే వారని... రాష్ట్ర హక్కులను సాధించే వారని చెప్పారు. ఇప్పటి ముఖ్యమంత్రులు మోదీనీ ఎన్ని సార్లు కలిశారు..? ఏపీకు ఏం తీసుకు వచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే...ఇక్కడ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. పోరాడుదాం... సాధిద్దామని.. ఈ రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేయడానికి కాంగ్రెస్ సిద్ధమని మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు గత 10 ఏళ్లుగా తీరని అన్యాయం జరిగిందని చెప్పారు. ఢిల్లీ నుంచి ఒక్క రూపాయి కూడా ఆంధ్రకు రాలేదని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఆంధ్రప్రదేశ్ దేశం గర్వించే వైఎస్ రాజశేఖర్ లాంటి గొప్ప నాయకుడిని అందించిందని మల్లికార్జున్ ఖర్గే చెప్పారు. మహానాయకుడు బిడ్డ వైఎస్ షర్మిలరెడ్డిని ఈ రాష్ట్రానికి సోనియాగాంధీ అధ్యక్షురాలిగా చేశారని చెప్పారు. షర్మిల న్యాయకత్వాన్ని బలపరుద్దామని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పుడు కాంగ్రెస్ జపం చేస్తున్నారని.. దేశంలో కాంగ్రెస్ లేనే లేదని అంటున్నాడన్నారు. అలాంటప్పుడు తమ ప్రభుత్వాలను ఎందుకు కూలుస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ మల్లికార్జున్ ఖర్గే దుయ్యబట్టారు. ఈ దేశంలో 10 ఏళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు రావాలని.. మోదీ ఎందుకు ఇవ్వలే?దని మల్లికార్జున్ ఖర్గే ప్రశ్నించారు. ఏపీలో రెండు కోట్ల ఉద్యోగాలను కేంద్రం ప్రకటించాలని.. రాష్ట్రానికి ఉద్యోగాలు వచ్చాయా.. ? అని ప్రశ్నించారు. కేంద్రం నుంచి ఒక్క




ఎమ్మెల్యేలను ఎందుకు కొంటున్నారు..? అని నిలదీశారు. ఈ దేశంలో ఈ దేశ రాజ్యాంగానికి ముంపు ఉందన్నారు. మోదీ అనే నియంత పాలనలో దేశ పరిస్థితి దారుణంగా ఉందని చెప్పారు. మోదీకి కాంగ్రెస్ అంటే భయం పట్టుకుందని ఆరోపించారు. అందుకే ఏఐసీపీ అగ్రనేత రాహుల్ గాంధీ మీద తిట్ల దండకం, సోనియాగాంధీని కూడా విమర్శిస్తున్నారని మండిపడ్డారు. చివరకు తనను కూడా వదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు సూర్యుడిని కూడా తానే తెచ్చానని మోదీ చెబుతాడని ఎద్దేవా చేశారు. ఏపీకు ఒకనాడు షర్మిల ముఖ్యమంత్రిగా అవుతారని చెప్పారు. కాంగ్రెస్ ఎన్నటికీ రైతుల పక్షం, పేదల పక్షం, మహిళల పక్షమేనని వివరించారు. మోదీ మాత్రం మన డబ్బులను కార్పొరేట్లకు దోచి పెడుతున్నారని విరుచుకుపడ్డారు. మోడీ కార్పొరేట్ పక్షమని.. ఈ దేశాన్ని మోసం చేస్తున్నారని ఉద్యోగం రాకపోయినా మోదీకి జగన్ వంగి వంగి దండాలు పెడుతున్నారని దెప్పిపొడిచారు. ఈ దేశంలో మోదీ అన్ని రకాల పన్నులు వేశాడని అన్నారు. పెట్రోల్ ధరలు భారీగా పెంచాడని అన్నారు. ఆంధప్రదేశ్‌కి మోదీ ప్రత్యేక హోదా అంశాన్ని ఎగ్గొట్టారని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కాకుండా అడ్డుకున్నారన్నారు. కనీసం నిధులు కూడా ఏపీకు ఇవ్వలేదని చెప్పారు. మోదీ అధికారంలోకి వస్తే విదేశాల్లో ఉన్న బ్లాక్‌మని తెస్తానని చెప్పారని.. తెచ్చారా అని నిలదీశారు. ఒకొక్కరికీ బ్యాంకులో రూ.15 లక్షలు వేస్తా అన్నారని.. ఒక్కరూపాయి కూడా ఈ దేశానికి ఎందుకు తేలేదని ప్రశ్నించారు. ఒక్కరి అకౌంట్‌లో అయినా కనీసం ఒక్క రూపాయి కూడా పడలేదని వివరించారు. రైతుల ఆదాయం రెండింతలు పెంచుతానని మోదీ అన్నారు... పెరిగిందా ? అని నిలదీశారు.

సినిమా CINEMA
మంగళవారం ● 27, ఫిబ్రవరి 2024
వెలుతురు
తెలుగు దినపత్రిక




## ‘సరిపోదా శనివారం’
# అంటున్న నేచురల్ స్టార్

నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ సెకండ్ కొలాబరేషన్ లో రాబోతున్న పాన్ ఇండియా ఫిల్మ్ ‘సరిపోదా శనివారం’. ‘అంటే సుందరానికీ’ చిత్రంలో నాని సాఫ్ట్ పాత్రలో కనిపించగా, ఈ చిత్రంలో మునుపెన్నడూ లేని యాక్షన్-ప్యాక్డ్ క్యారెక్టర్‌లో ఆశ్చర్యపరచబోతున్నారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి భారీ బడ్జెట్‌తో భారీ కాన్వాస్‌తో ఈ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తున్నారు. నానికి బర్త్ డే విషెస్ తెలుపుతూ మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు.

నాని పాత్ర ప్రత్యేక స్వభావాన్ని సూచించే SJ సూర్య వాయిస్‌ఓవర్‌తో టీజర్ ప్రారంభమైంది, అతని పాత్ర పేరు సూర్య. ప్రతి మనిషిలాగే, హీరోకి కూడా కోపం వస్తుంది, కానీ అతను దానిని ప్రతిరోజూ చూపించడు. అతనిలో ఉన్న ప్రత్యేకత ఏమిటంటే, అతను జరిగిన సంఘటనలన్నింటినీ పేపర్‌పై వ్రాసి, శనివారాల్లో తనను ఇబ్బంది పెట్టేవారిని వేటాడడం ప్రారంభిస్తాడు. ఈ గ్లింప్స్ పోలీసుగా కనిపించిన SJ సూర్య, నాని పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలపడంతో ముగుస్తుంది.

మొదటి నుంచి వివేక్ ఆత్రేయ తనదైన కాన్సెప్ట్‌లతో సినిమాలు చేస్తూ తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఇప్పుడు తొలిసారిగా పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్ చేస్తున్నారు. నాని క్యారెక్టర్‌ని ప్రెజెంట్ చేసిన విధానం, టీజర్‌ని కట్ చేసిన విధానం ఆకట్టుకున్నాయి.

నాని క్యారెక్టర్ డిజైన్ చాలా ఫ్రెష్‌గా ఉంది. అతను రగ్గడ్, స్టైలిష్ లుక్‌లో కనిపించారు. టీజర్‌లో డైలాగ్స్ లేకపోయినా అతని స్క్రీన్ ప్రెజెన్స్ అద్భుతంగా ఉంది. నానిలోని మాస్ డిస్ట్రాక్టివ్ ఎనర్జీ అందరినీ ఉర్రూతలూగిస్తుంది. అతను సిగరెట్ తాగే విధానం పాత్రకు డైనమిజాన్ని తీసుకొచ్చింది. వెనుక సీటులో అజయ్ ఘోష్ కూర్చొని వుండగా రిక్షా తొక్కే సన్నివేశం చాలా ఎట్రాక్టివ్‌గా వుంది. యాక్షన్ బ్లాక్‌లు ఇంటెన్స్‌గా వున్నాయి.

మురళి జి క్యాప్చర్ చేసిన ఫ్రేమ్‌లు అత్యుత్తమంగా ఉన్నాయి, జేక్స్ బిజోయ్ తన అద్భుతమైన స్కోర్‌తో విజువల్స్‌ని మరింత ఎలివేట్ చేసారు. బ్యాక్ గ్రౌండ్ లో సమవర్ధి పాట నాని క్యారెక్టర్‌కి ఎలివేషన్ ఇస్తుంది. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణ విలువలు టాప్ క్లాస్‌లో వున్నాయి. మొత్తం మీద, టీజర్ నాని ఫెరోషియస్ పెర్ఫార్మెన్స్‌తో కట్టిపడేసింది.

## ‘గామి’లో జాహ్నవి

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మోస్ట్ ఎవైటెడ్ అడ్వెంచర్ డ్రామా ‘గామి’ థియేట్రికల్ ట్రైలర్ మరో వారంలో ఫిబ్రవరి 29న విడుదల కానుంది. వెరీ టాలెంటెడ్ చాందినీ చౌదరి ఈ సినిమాలో కథానాయిక. పోస్టర్ ద్వారా చాందిని పాత్రను జాహ్నవిగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు.




చాందిని కళ్లజోడుతో పెక్యులర్ గా వున్న ఫస్ట్ లుక్ ఆకట్టుకుంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ఆమె వీధుల్లో నడుస్తూ కనిపించింది. చాందినితో పాటు విశ్వక్ చేసిన సాహస యాత్రను సినిమాలో అద్భుతంగా చూపించనున్నారు. మానవ స్పర్శను అనుభవించలేని అరుదైన వ్యాధితో బాధపడే అఘోరా పాత్రలో విశ్వక్ సేన్ నటించారు. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రానికి క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ సమర్పిస్తుంది. హారిక పెడాడ, మహ్మద్ సమద్ ముఖ్య తారాగణం. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ విశ్వనాథ్ రెడ్డి, రాంపీ నందిగాం అందిస్తున్నారు. నరేష్ కుమారన్ మ్యూజిక్. విద్యాధర్ కాగిత, ప్రత్యూష్ వత్యం స్క్రీన్ ప్లే సమకూరుస్తున్నారు. గామి మార్చి 8న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## జక్కన్న ఇంటర్నేషనల్ ప్లానింగ్?

సూపర్‌స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి తెరకెక్కించనున్న భారీ పాన్ ఇండియా సినిమా ప్రారంభోత్సవం గురించి అభిమానులు ఆసక్తిగా వేచి చూస్తున్నారు. సాధ్యమైనంత తొందర్లోనే ఈ సినిమాను ప్రారంభించేందుకు జక్కన్న రెడీ అవుతున్నారని ఊహాగానాలు సాగుతున్నాయి. అయితే ఈసారి అధికారిక లాంచింగ్ కార్యక్రమం ఏ స్థాయిలో ఉండబోతోందో కూడా ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు.

మునుపటితో పోలిస్తే టాలీవుడ్ రేంజ్ అమాంతం పెరిగింది. దర్శకుడు రాజమౌళి అంటే ఇప్పుడు ఇంటర్నేషనల్ ఫిగర్. ఆయనను స్టీవెన్ స్పీల్ బర్గ్, జేమ్స్ కామెరూన్, నోలాన్ అంతటివారే గుర్తించగలరు. అంతగా ఆర్.ఆర్.ఆర్ పేరు తెచ్చింది. హాలీవుడ్ క్రిటిక్స్ పురస్కారాలు సహా గోల్డెన్ గ్లోబ్, ఆస్కార్ అవార్డుల్లో ఆర్.ఆర్.ఆర్ పేరు మార్మోగడంతో ఈ వేదికపై కనిపించిన రాజమౌళి తదితర బృందంపై అందరి ఫోకస్ మళ్లింది. ముఖ్యంగా హాలీవుడ్ మీడియాకు ఇప్పుడు రాజమౌళి పాత వాడే.





అందుకే త్వరలో జరగనున్న మహేష్ బాబు - రాజమౌళి సినిమా (ఎంఎస్ఎంబి 29) ప్రారంభోత్సవాన్ని మునుపటిలా కాకుండా యూనిక్ గా ఇంటర్నేషనల్ రేంజులో ఉండేలా రాజమౌళి ప్లాన్ చేస్తున్నారని గుసగుస వినిపిస్తోంది. కనీసం ఒక ప్రముఖ హాలీవుడ్ అగ్ర దర్శకుడు ఈ ఈవెంట్ కి హాజరయ్యేలా, అలాగే హాలీవుడ్ మీడియా కవరేజీ జరిగేలా చూడాలని ప్లాన్ చేస్తున్నారట. రాజమౌళికి అత్యంత ఇష్టులైన స్టీవెన్ స్పీల్ బర్గ్, జేమ్స్ కామెరూన్ లను ఆహ్వానించాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోందట. దీనికోసం రాజమౌళి వారసుడైన కార్తికేయను రంగంలోకి దించారు అంటూ ఒక సెక్షన్ మీడియా ప్రచారం చేస్తోంది.

నిజానికి ఆ స్థాయి దర్శక దిగ్గజాలను ఒక తెలుగు సినిమా (ఇప్పుడు పాన్ ఇండియా సినిమా) లాంచింగ్ కోసం పిలవడం అంటే అసాధారణమైన చర్య. ఈ ప్రయత్నం సఫలమవ్వాలనే ఆకాంక్షిద్దాం. కానీ అదేమీ అంత సులువేమీ కాదు. అయితే ఇంటర్నేషనల్ మీడియాను ఆహ్వానిస్తే ఆ మేరకు ప్రచారం ప్రపంచవ్యాప్తంగా మార్మోగుతుందనడంలో సందేహం లేదు. స్పీల్ బర్గ్ తెరకెక్కించిన ఇండియానా జోన్స్ లైన్స్ లోనే మహేష్ సినిమా ఉంటుందని ఇంతకుముందు కథనాలొచ్చాయి. అందుకే ఇప్పుడు స్పీల్ బర్గ్ నే లాంచింగ్ కార్యక్రమానికి పిలుస్తారంటూ ఊహాగానాలు సాగుతున్నాయి. అయితే దేనికీ అధికారికంగా కన్ఫర్మేషన్ లేదు. ఇటీవల స్క్రిప్టు కు మెరుగులు అద్దుతున్నారని కీరవాణి బాణీల కోసం కసరత్తు చేస్తున్నారని టాక్ వినిపించింది.

ఈ సినిమాకి కథానాయికలను కూడా ఎంపిక చేయాల్సి ఉంది. బాహుబలి సినిమాకి మొదటి ప్రెస్ మీట్ హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్లో గ్రాండ్ గా నిర్వహించారు. కానీ లాంచింగ్ హంగామా అంతంత మాత్రమే. కానీ ఆ తర్వాత ఆర్.ఆర్.ఆర్ కోసం భారీ ఈవెంట్ ని నిర్వహించడం ఆసక్తిని కలిగించింది. అయితే అవన్నీ లోకల్ గా సాగిన ప్రచారాలే.

కానీ ఇప్పుడు అందుకు భిన్నంగా విదేశాల్లో మహేష్-రాజమౌళి సినిమా లాంచ్ అవుతుందా? అన్నది చూడాలి. ఇంటర్నేషనల్ మీడియా కవరేజీ అంటే .. అమెరికా ఇంగ్లండ్ లేదా ఏదైనా పెద్ద దేశంలో లాంచింగ్ చేస్తారా? అన్నది వేచి చూడాలి.

## స్మశానంలో టీజర్ లాంచ్..
# పిచ్చి పీక్స్

అద్భుతమైన అభినయంతో ఆకట్టుకునే అందాల ముద్దుగుమ్మ అంజలి టైటిల్ పాత్రలో నటిస్తోన్న హారర్ ఎంటర్‌టైనర్ ‘గీతాంజలి మళ్ళీ వచ్చింది’. 2014లో తక్కువ బడ్జెట్‌తో రూపొంది బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. దీనికి సీక్వెల్ చిత్రమే ‘గీతాంజలి మళ్ళీ వచ్చింది’. గీతాంజలి సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాన్ని సాధించటమే కాదు ఓ ట్రెండ్ సెట్టర్‌గా నిలిచి మరెన్నో సినిమాలకు దారి చూపించింది. ఇప్పుడు దీనికి సీక్వెల్‌గా ‘గీతాంజలి మళ్ళీ వచ్చింది’ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రావటానికి సన్నద్ధమవుతోంది. కోన ఫిల్మ్ కార్పొరేషన్, ఎం.వి.వి.సినిమాస్ బ్యానర్స్‌పై కోన వెంకట్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ‘గీతాంజలి మళ్ళీ వచ్చింది’లో హీరోయిన్ అంజలికి ఎంతో ప్రత్యేకమైనదనే చెప్పాలి. కథ మొత్తం ముఖ్యంగా తన పాత్ర చుట్టూనే తిరుగుతూ ఉంటుంది. ఎందుకంటే ఆమె ఆ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తుండటమే కాదు, ఆమె కెరీర్ మైల్ స్టోన్ మూవీ 50వ చిత్రంగా అలరించనుంది. హారర్ కామెడీ జోనర్ చిత్రాల్లో భారీ బడ్జెట్‌తో దీన్ని తెరకెక్కిస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ లుక్‌కి అద్భుతమైన స్పందన రావటమే కాదు



అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ క్రమంలో మేకర్స్ ఈ సినిమాకు సంబంధించి టీజర్‌ను విడుదల చేయటానికి సిద్ధమయ్యారు.

అయితే అది ఎలా అంటే కాస్త వెరైటీగా ప్లాన్ చేశారు మేకర్స్. ఇప్పటి వరకు ఎవరూ ఊహించని విధంగా ఈ కార్యక్రమాన్ని ప్లాన్ చేయటం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఫిబ్రవరి 24 రాత్రి 7 గంటలకు బేగంపేట స్మశానంలో ‘గీతాంజలి మళ్ళీ వచ్చింది’ టీజర్‌ను విడుదల చేయబోతున్నారు. హారర్ చిత్రం కావటంతో చిత్ర యూనిట్ టీజర్ లాంచ్‌ను ఇలా ప్లాన్ చేసింది. ఇండియన్ సినిమా చరిత్రలోనే ఇలాంటి వేడుక జరగటం ఇదే తొలిసారి. యువ ప్రతిభను ప్రోత్సహించటంలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ ఎప్పుడూ ముందుంటుంది. నిన్నుకోరి, నిశ్శబ్దం వంటి చిత్రాలకు కొరియోగ్రఫీ చేసిన అమెరికాలోని అట్లాంటాకు చెందిన కొరియోగరాఫర్ శివ తుర్లపాటి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతుండటం విశేషం.

ఇక ఇదిలా ఉంటే కొంతమంది స్మశానంలో టీజర్ లాంచ్ ఏమిటి అంటూ సోషల్ మీడియాలో కొన్ని కామెంట్లు పెడుతున్నారు. వినడానికి కాస్త హాస్యంగా ఉన్నప్పటికీ పిచ్చి పీక్స్ అనే రేంజ్ ఈ సినిమా ప్రమోషన్స్ జరుగుతున్నాయని కొందరు గుసగుసలాడుతున్నారు. ఎంత హారర్ మూవీ అయినప్పటికీ స్మశానంలో లాంఛింగ్ ప్రోగ్రామ్ ఏమిటి... రేపు సినిమా కూడా అక్కడే ఓ తెర కట్టి ప్రేక్షకులను పిలిచి నిజమైన భయభ్రాంతులు కలిగే ఫీలింగ్ కలగజేస్తారా ఏమిటి అన్నట్లు కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇంత కాలం సినిమా టైటిల్సే వెరైటీ అనుకున్నాం ఇప్పుడు ప్రమోషన్స్ కూడా వెరైటీగా చేస్తున్నారు. దీన్ని వెరైటీ అనేకంటే వింత..విడూరం అనొచ్చేమో బహుశా!

## మెగా గుడ్ న్యూస్..ఈసారి వారసుడేనా?

రామ్ చరణ్-ఉపాసన క్లీంకారకి జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. ఆ దంపతు లిద్దరికీ క్లీంకార తొలి సంతానం కావడంతో ఆనందానికి అవదుల్లేవ్. ప్రస్తుతం తల్లిదండ్రులుగా క్లీంకార బేబి మూవ్ మెంట్స్ ని ఎంతో ఆస్వాదిస్తున్నారు. చరణ్ కి సమయం దొరికితే క్లీంకారతోనే ఆడుకుంటున్నాడు. ఇక ఉపాసన ఓవైపు అపోలా బాధ్యతలు నిర్వహిస్తూనే తల్లిగానూ తాను నిర్వర్తించాల్సిన అన్ని బాధ్యతలు దగ్గరుండి చూసుకుంటున్నారు. లక్షలు పోసి ఓ కేర్ టేకర్ ని నియమించుకున్నా! క్లీంకార చుట్టూ ఎప్పుడు మామ్ కనిపిస్తూనే ఉంది. క్లీంకార ఇంకా నెలలు బేబినే. ఇటీవలే ఉపాసన జన్మనిచ్చిన నేపథ్యంలో రెండవ బిడ్డకు ఎక్కువ గ్యాప్ తీసుకోవడానికి ఆస్కారం ఉంటుంది. కానీ ఉపాసన మాత్రం ఆ ఛాన్స్ తీసుకోవడం లేదు. త్వరలోనే రెండవ బిడ్డకు ప్లాన్ చేస్తున్నట్లు ఉపాసన రివీల్ చేసారు. -నేను ఆలస్యంగా పిల్లల్ని కనాలి అనుకున్నా. అందుకే పెళ్లైన పదేళ్ల తరువాత క్లీంకారకు జన్మనిచ్చా. పిల్లల కోసం ఎవరెంత పోరు పెట్టినా లెక్క చేయ లేదు. ఇలాంటి నిర్ణయం తీసుకున్నందుకు నాకేమీ బాధలేదు. అది పూర్తిగా నా ఇష్టం. ప్రస్తుతం నేను సెకెండ్ ప్రెగ్నెన్సీకి సిద్ధంగా ఉన్నాను - అన్నారు. తొలి సంతానం ఆలస్యమయ్యే సరికి ఎన్నో విమర్శలు ఎదుర్కున్నట్లు గతంలో ఉపాసన తెలిపిన సంగతి తెలిసిందే. పిల్లల్ని కావాలని ఆలస్యం చేస్తున్నారా? లేక ఇంకేదైనా కారణాలతో మాతృమూర్తి అనుభూతికి దూరంగా ఉంటున్నారా? అని రకరకాల సందేహాలు తెరపైకి వచ్చాయి.



## ప్రామెసింగ్ సస్పెన్స్ థ్రిల్లర్
# ‘బహుముఖం’ టీజర్

యంగ్ ట్యాలెంటెడ్ హర్షివ్ కార్తీక్ ప్రధాన పాత్రలో నటించడంతో పాటు రచన, నిర్మాణం, దర్శకత్వం వహించిన చిత్రం బహుముఖం. గుడ్, బ్యాడ్ & ది యాక్టర్ అనేది ట్యాగ్‌లైన్. ఈ సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్ అట్లాంటా, మాకాన్, కాంటన్ జార్జియా, USA పరిసర ప్రాంతాలలో అనేక ప్రదేశాలలో చిత్రీకరించారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయడం ద్వారా మేకర్స్ ఇటీవలే ప్రచార కార్యక్రమాలను ప్రారంభించారు, దీనికి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు చిత్ర టీజర్‌ను గ్రాండ్ గా లాంచ్ చేశారు.

నిర్బంధ కేంద్రంలో కొన్నేళ్ళు గడిపిన తర్వాత, తన్వీర్ తన కౌన్సెలింగ్ సెషన్‌లలో భాగంగా ప్రతి నెలా సైకోథెరపిస్ట్ దిశను కలుస్తాడు. నటుడిగా తన, తన తల్లి కలను కొనసాగించడానికి ఆమె నుండి సహాయం కోరతాడు. అయినప్పటికీ, తన చుట్టూ ఉన్న వ్యక్తులకు ముప్పు కలిగించే టెర్రిఫిక్ సీక్రెట్స్ తనకి తెలుసు. థ్రిల్లింగ్ రివీల్‌లు, కథలో ఊహించని మలుపులతో ఈ ఉత్కంఠభరితమైన డ్రామాలో కథ ప్రేక్షకులని అందులో లీనం చేస్తుంది.

టీజర్‌ని బట్టి చూస్తే సినిమాకు బహుముఖం అనే టైటిల్ యాప్ట్. ఈ వీడియో కథానాయకుడి వివిధ షేడ్స్ చూపిస్తుంది. హర్షివ్ కార్తీక్ ప్రధాన పాత్రలో ఆకట్టుకున్నాడు. అతను రచన, దర్శకత్వంతో సహా ఇతర విభాగాలను కూడా అద్భుతంగా నిర్వహించాడు. స్వర్ణిమా సింగ్, మరియా మార్టినోవా తమ పాత్రలలో చక్కగా రాణించారు.

ల్యూక్ ఫ్లెచర్ సినిమాటోగ్రఫీ, శ్రీచరణ్ పాకాల బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బిగ్గెస్ట్ ఎసెట్. క్రిస్టల్ మౌంటైన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ చిత్రానికి అరవింద్ రెడ్డి సహ నిర్మాత. రామస్వామి, హర్షివ్ కార్తీక్ డైలాగ్స్ అందించిన ఈ చిత్రానికి ఫణి కళ్యాణ్ సంగీత దర్శకుడు. గ్యారీ బిహెచ్‌తో పాటు ఎడిటింగ్ కూడా చూసుకుంటారు హర్షివ్ కార్తీక్. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నారు మేకర్స్.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో ముఖ్య అతిధిగా పాల్గొన్న డైరెక్టర్ శశికిరణ్ తిక్క మాట్లాడుతూ..'బహుముఖం' టీజర్ చాలా ప్రామెసింగ్ గా వుంది. నాకు చాలా నచ్చింది. టీజర్ లో విజువల్ తో పాటు సౌండ్ కి చాలా ప్రాధాన్యత ఇచ్చారు. సౌండ్ డిజైన్ చాలా బావుంది. శ్రీచరణ్ బీజీఎం అదరగొట్టారు. కార్తిక్ చాలా హార్డ్ వర్క్ చేశారు. టీజర్ చూసినప్పుడు అది కనిపిస్తోంది. ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అన్నారు.

సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల మాట్లాడుతూ..ఇది సస్పెన్స్ సైకలాజికల్ థ్రిల్లర్. ఈ సినిమా నేపథ్య సంగీతం చేశాను. ఎక్కడా రాజీపడకుండా



చేయడం జరిగింది. చాలా ప్యాషన్ తో కష్టపడి ఈ సినిమా చేశారు కార్తిక్. తప్పకుండా అందరూ ఆదరించాలి’ అని కోరారు.

హర్షివ్ కార్తీక్ మాట్లాడుతూ.. ప్రేక్షకులకు గుర్తుండిపోవాలనే ఉద్దేశంతో ఈ సినిమా చేశాం. ఈ వేడుకకు ముఖ్య అతిధిగా వచ్చిన దర్శకుడు శశిగారికి ధన్యవాదాలు. ఇది యూఎస్ లో చేసిన పక్కా తెలుగు సినిమా. ఫణి కళ్యాణ్ గారు చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. శ్రీచరణ్ పాకాల నెక్ట్స్ లెవల్ బీజీఎం ఇవ్వడంతో పాటు చాలా సపోర్ట్ చేశారు. వారితో మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. డైలాగ్ రైటర్ రామస్వామి గారితో పాటు ఈ సినిమా కోసం పని చేసిన అందరూ చాలా సపోర్ట్ చేశారు. నాకు ఊహ తెలిసినప్పుడు చూసిన మొదటి సినిమా చిరంజీవి గారి గ్యాంగ్ లీడర్. నా సూపర్ హీరో చిరంజీవి గారు. చిన్నప్పుడు ఆయనలానే అనుకరిస్తూ డ్యాన్సులు చేసేవాడిని. అక్కడే నటనపై, సినిమాపై ఆసక్తి ఏర్పడింది. చాలా పాషన్, హార్డ్ వర్క్ తో చేసిన సినిమా ఇది. తప్పకుండా అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది" అన్నారు.

# బొగ్గు కుంభకోణం కేసు

## సుప్రీంలో రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాల సవాల్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(వెలుతురు):** బొగ్గు కుంభకోణం కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన ఆదేశాలను పొట్లూరి వరప్రసాద్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. బొగ్గు కుంభకోణం మనీలాండరింగ్ కేసులో పొట్లూరి వరప్రసాద్‌ను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతి ఇస్తూ... ఈ ఏడాది జనవరి 30న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తుది ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఆ ఉత్తర్వులను ఆయన నేరుగా సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే పొట్లూరి పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ప్రత్యేక కోర్టు ఉత్తర్వులను హైకోర్టులో సవాలు చేయకుండా... నేరుగా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంపై జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం అభ్యంతరం తెలిపింది. 2017లో సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకే బొగ్గు కుంభకోణంపై ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేశారని పొట్లూరి తరపు న్యాయవాదులు పేర్కొన్నారు. 2017లో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేస్తూ.. ఇచ్చిన ఆదేశాలు ఇప్పుడు ఎలా వర్తిస్తాయని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ పిటిషన్‌లో తదుపరి వాదనలకు ముందు... హైకోర్టుకు వెళ్లకుండా నేరుగా సుప్రీంకోర్టుకు వచ్చే వ్యవహారంపై తాము ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో ఈడి అభిప్రాయం తీసుకున్న తరువాతే నిర్ణయం తీసుకుంటామంది. 2017లో ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రత్యేక కోర్టు ఆదేశాలను నేరుగా సుప్రీంకోర్టులో సవాలు చేయవచ్చో లేదో కౌంటర్ దాఖలు చేయాలని ఈడిని న్యాయస్థానం ఆదేశిస్తూ.. తదుపరి విచారణ రెండు వారాల తర్వాత చేపడతామని జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా ధర్మాసనం పేర్కొంది.

# పివి ఎక్స్‌ప్రెస్‌వేపై కారు బోల్తా

**హైదరాబాద్,ఫిబ్రవరి26(వెలుతురు):** రాజేంద్రనగర్ పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పై రోడ్డు ప్రమాదం జరిగింది. ఆరంఘర్ చౌరస్తా 296 పిల్లర్ దగ్గర అదుపు తప్పి కారు బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో ప్రమాదం తప్పింది. మెహదీపట్నం నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రాజేంద్రనగర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎక్స్ ప్రెస్ వే మీద ట్రాఫిక్ జాం తలెత్తకుండా రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న కారును క్రేన్ సహాయంతో తొలగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటికి చేరిన రుత్విక్ రాజ్ మృతదేహం

## కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు

**హైదరాబాద్,ఫిబ్రవరి26(వెలుతురు):** సికింద్రాబాద్ తిరుమలగిరికి చెందిన రుత్విక్ రాజన్ అనే యువకుడు బ్రెయిన్ స్ట్రోక్‌తో అమెరికాలో మృతి చెందిన ఘటన అతడి కుటుంబంలో విషాదం నింపింది. రిటైర్డ్ ఆర్‌డిఓ తులసీరాజన్ పెద్ద కుమారుడు బండ రుత్విక్ రాజన్ (30) రెండేళ్ల క్రితం ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లాడు. అక్కడ యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్‌లో చేరి ఇటీవలే ఎంఎస్ పూర్తి చేశాడు. ఉద్యోగం కోసం వెతుకుతున్న రుత్విక్ రాజ్ తన స్నేహితులతో కలిసి ఉంటున్నాడు. ఈ క్రమంలో గత వారం రుత్విక్ తన స్నేహితులతో కలిసి భోజనం చేస్తుండగా ఒక్కసారిగా కిందపడిపోయాడు. వెంటనే చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రుత్విక్‌రాజ్‌కు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు తేలింది. ఆదివారం రాత్రి రుత్విక్ మృతదేహం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంది. అక్కడి నుంచి కుటుంబ సభ్యులు సికింద్రాబాద్‌కు తరలించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, రుత్విక్ స్నేహితులు శోకసంద్రంలో మునిగారు. అందరితో స్నేహంగా మెలిగేవాడని, మంచి ఉద్యోగం చేసి కుటుంబానికి పెద్దదిక్కు అవుతాడని భావించామని కుటుంబ సభ్యులు వాపోయారు. అందరితో కాసేపు ఫోన్ లో మాట్లాడిన రుత్విక్ ? కొద్దిసేపటికే చనిపోయాడని వార్త రావడం కలిచివేసిందని కంటతడిపెట్టారు.

# బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ షాక్

## దంపతుల దుర్మరణం

**వికారాబాద్,ఫిబ్రవరి26(వెలుతురు):** బట్టలు ఆరేస్తుండగా విద్యుత్‌షాక్‌తో దంపతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలంలోని బురాన్‌పూర్ గ్రామంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బురాన్‌పూర్‌కు చెందిన దంపతులు బోయిన లక్ష్మణ్(48), లక్ష్మి(42) వారి ఇంటి ముందున్న రేకుల షెడ్డు వద్ద బట్టలు ఆరేసేందుకు తీగలు ఏర్పాటు చేసుకున్నారు. సోమవారం ఉదయం బట్టలు ఆరేసే క్రమంలో వారు కట్టిన తీగకు విద్యుత్ ప్రసరించింది. దీంతో విద్యుత్ షాక్‌కు గురై దంపతులిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆ కాలనీకి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక లోపం కారణంగానే ఈ ఘటన జరిగినట్లు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఆ దంపతులకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుల నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి

## టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ హర్షం

**హనుమకొండ,ఫిబ్రవరి26(వెలుతురు):** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా ఐజేయు జాతీయ అధ్యక్షులు కె .శ్రీనివాస్ రెడ్డిని నియమించడం పట్ల టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది.ఐజేయు జాతీయ నాయకులు దాసరి క్రిష్ణా రెడ్డి, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, కోశాధికారి బి. పురుషోత్తం, రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరమణ,గుంటి విద్యాసాగర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, మాజీ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, పిన్నా శివకుమార్, పివి మదన్ మోహన్, జిల్లా కార్యవర్గం,ఆఫీస్ బేరర్ లు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టు అయిన శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జర్నలిస్టులకు ఎంతగానో మేలు చేకూరనుందని తెలిపారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొన్న సమస్యలను శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులతో పాటు ఇల్లు, ఇళ్ల స్థలాలపై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులకు సముచితమైన న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఇటీవల మేడారంలో పర్యటన సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తామని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టీసీకీ ఆదాయం తెచ్చిన మేడారం

## వరంగల్ రీజియన్‌లో భారీగా రాబడి

**వరంగల్,ఫిబ్రవరి 26(వెలుతురు):** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు వసూళ్లు తెచ్చిపెట్టింది. ఈ సారి ఊహించని విధంగా గణనీయంగా ఆదాయం పెరిగింది. రెండేళ్లకోసారి జరుగుతున్న మేడారం జాతరకు భక్తులను ఆర్టీసీ సంస్థ క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నది. జాతర భక్తులను తరలించడంలో ప్రజల మెప్పు పొందుతూ ఆదాయాన్ని పెంచుకున్నది. ఈ ఫిబ్రవరిలో జరిగిన మేడారం జాతరకు రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ మెరుగైన సేవలు అందించింది. వారం రోజులపాటు రాత్రింబవళ్లు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సంస్థ భక్తులను చేరవేసింది. వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, రంగారెడ్డి రీజియన్ల నుంచి వేల బస్సులు మేడారం జాతరక రాకపోకలు కొనసాగించాయి. ప్రతి జాతరలో వరంగల్ రీజియన్ నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. ఈసారి కూడా ఉమ్మడి వరంగల్ రీజియన్ పరిధిలోని వరంగల్-1, వరంగల్-2, హన్మకొండ, భూపాలపల్లి, తొర్రూర్, మహబుబాబాద్, జనగాం, నర్సంపేట, పరకాల డిపోల నుంచి హన్మకొండ, కాజీపేట, వరంగల్ కూరగాయాల మార్కెట్, జనగాం, స్టేషన్ ఘన్‌పూర్, కొత్తగూడ, పరకాల, చిట్యాల, మహబుబాబాద్, భూపాలపల్లి, ములుగు ఘన్‌పూర్, కాటారం, సిరోంచ, కాళేశ్వరం, తొర్రూర్, వర్ధన్నపేట, నార్లాపూర్, పస్రా పాయింట్ల నుంచి వరంగల్ రీజియన్ నుంచి రాత్రి పగలు భక్తులను గమ్యస్థానాలకు చేరవేశాయి. గత జాతరకంటే ఈసారి బస్సులలో ప్రయాణించిన భక్తుల సంఖ్య పెరిగిందని అంటున్నారు. మొత్తానికి మేడారం జాతర పేరుతో ఆర్టీసీ వరంగల్ రీజియన్‌కు ఆదాయం గణనీయంగా పెరిగింది. జాతర జాతరకు ఆదాయం పెంచుకోవడంలో వరంగల్ రీజియన్ అధికారులు , సిబ్బంది శక్తివంచన లేకుండా పనిచేయడం వల్ల ఆదాయం పెరుగుతుందని చెప్పవచ్చు. మొత్తానికి జాతరతో ఆర్టీసీ సంస్థకు భారీగా ఆదాయం రావడం వల్ల రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉన్నతాధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



- అందరికీ సంక్షేమ పథకాలను అందచేశా
- కుప్పంలో కృష్ణా బ్రాంచ్ కెనాల్ ప్రారంభం
- ఇన్నేళ్లు సిఎంగా, ఎమ్మెల్యేగా బాబు చేసిందేమిటి?
- బాబును భరించినందుకు కుప్పం ప్రజలకు కృతజ్ఞతలు
- శాంతిపురం సభలో సిఎం జగన్ వెల్లడి

# కుప్పం ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నా

**చిత్తూరు,ఫిబ్రవరి26(వెలుతురు):** కుప్పం ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నామని.. కులం, మతం, ప్రాంతం, పార్టీతో సంబంధం లేకుండా సంక్షేమం అందించామని సీఎం జగన్ తెలిపారు. సోమవారం హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పంకు నీటిని విడుదల చేసిన ఆయన.. కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు చేసి కుప్పం బ్రాంచ్ కెనాల్ ను జాతికి అంకితం చేశారు. కుప్పం ప్రజలకు తాగు, సాగునీటి కష్టాలు లేకుండా చేయాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. '672 కిలోమీటర్లు దాటుకుని, 1600 అడుగులు పైకెక్కి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి హంద్రీనీవా సుజల స్రవంతిలో భాగంగా కృష్ణమ్మ కుప్పంలోకి ప్రవేశించింది. చరిత్రలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ పరిణామం. చంద్రబాబు హయాంలో దోచేసుకుని, దాచేసుకుని ఆనాటి ఈ ప్రాజెక్టును నిర్వీర్యం చేస్తే.. ఈరోజు మీ అందరి ప్రభుత్వం దాన్ని సగర్వంగా పూర్తి చేసింది. మరో 2 రిజర్వాయర్లు ప్రారంభించేందుకు కూడా శ్రీకారం చుట్టాం. కుప్పంకే నీళ్లివ్వలేని చంద్రబాబు రాష్ట్రానికి ఏం చేస్తారు.? ఇన్నేళ్లు ఆయన్ను భరించిన కుప్పం ప్రజల సహనానికి నా జోహార్లు.' అంటూ సీఎం వ్యాఖ్యానించారు. 2 లక్షల మంది ప్రజలకు సాగు, తాగునీరు అందించాలన్న లక్ష్యంతో మీ బిడ్డ ప్రభుత్వం కుప్పం ప్రజల కల సాకారం చేసిందని సీఎం జగన్ తెలిపారు. 'చంద్రబాబు హయాంలో లాభాలు ఉన్న పనులు మాత్రమే చేశారు. కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు 34 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్నారు. 14 ఏళ్లు సీఎంగా చేశారు. అయినా బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేయలేకపోయారు. కుప్పానికి కృష్ణమ్మ నీరు తెచ్చింది. కుప్పాన్ని మున్సిపాలిటీగా మార్చింది. రెవెన్యూ డివిజన్, పోలీస్ సబ్ డివిజన్ ఇచ్చింది ఎవరంటే.? మీ బిడ్డ జగన్ అని అన్నారు. చిత్తూరు డెయిరీని తెరిపించడమే కాకుండా, దేశంలో అతిపెద్ద సహకార సంఘం డెయిరీ అమూల్ ను తీసుకొచ్చి పలమనేరు పాడి రైతులందరికీ గిట్టుబాటు ధర అందించేలా ఏర్పాటు చేశాం. ఇదే చిత్తూరు జిల్లాలో ప్రతిష్టాత్మక సంస్థ వెల్లూరు మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేశాం. ఈ నియోజకవర్గంలోని అక్క చె÷-లలెమ్మల ఖాతాల్లో రూ.1400 కోట్లను జమ చేశాం.' అని జగన్ వివరించారు. ప్రజలకు మంచి చేసుంటే చంద్రబాబుకు పొత్తులెందుకని సీఎం జగన్ ఎద్దేవా చేశారు. 'కాపులకు చంద్రబాబు చేసిన మంచి ఏమిటో చెప్పాలి. భరత్ ను కుప్పం ఎమ్మెల్యేగా గెలిపించండి. ఆయన గెలిచిన తర్వాత మంత్రిని చేస్తాను. మీ బిడ్డను గెలిపిస్తేనే పేదవారికి మంచి జరుగుతుంది. కేవలం అవసరానికి వాడుకుని వదిలేసే చంద్రబాబు ఎందుకు.?. ప్రజలను మోసం చేయడానికే ఆయన రంగుల మేనిఫెస్టోతో వస్తారు. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే ఒక్క స్కీమ్ అయినా ఉందా.?. కుప్పం ప్రజలు చంద్రబాబును నిలదీయాల్సిన అవసరం ఉంది' అంటూ జగన్ పిలుపునిచ్చారు.కుప్పంలోని



శాంతిపురం సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. '2022లో కుప్పంకు వచ్చినప్పుడు కృష్ణా నీటిని తీసుకొస్తానని హామీ ఇచ్చాను. ఇప్పుడు కృష్ణా జలాలను సగర్వంగా కుప్పంకు తీసుకువచ్చాం. 672 కిలోమీటర్ల దూరం నుంచి కృష్ణా జలాలు కుప్పం ప్రవేశించాయి. కుప్పం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాను. కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేస్తామని చెప్పిన చేసి చూపించాం అని అన్నారు. కుప్పంలో కేవలం 31వేల మందికి మాత్రమే చంద్రబాబు పెన్షన్ ఇచ్చారు. మన ప్రభుత్వంలో రూ.3వేలకు పెన్షన్ పెంచి 45974 మందికి పెన్షన్ ఇస్తున్నాం. ఇక్కడా లంచాలు, వివక్ష లేకుండా పెన్షన్ అందిస్తున్నాం. కుప్పంలో 44640 మంది రైతులకు రూ.241 కోట్లు రైతు భరోసా ఇచ్చాం. ంద్రబాబు హయాంలో రైతు భరోసా అనే కార్యక్రమమే లేదు. చుప్పం నియోజకవర్గంలో 1400 మంది వలంటీర్లు సేవలు అందిస్తున్నారు. కుప్పంలో 76 విలేజ్ క్లినిక్స్ ఏర్పాటు చేశాం. పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేశారు. వైఎస్సార్ ఆసరా కింద రాష్ట్రంలో రూ.26వేల కోట్లు అందించాం. కుప్పంలో 44888 మహిళలకు రూ.172 కోట్లు ఇచ్చాం. కుప్పంలో 35951 మంది తల్లులకు జగనన్న అమ్మఒడి ఇచ్చాం. కుప్పంలో 15727 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చాం. నెలలో మరో 15వేల ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నాం. కుప్పంలో 93 శాతం ప్రజలకు మన ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి. వైఎస్సార్ చేయూత ద్వారా 19921 మందికి రూ.85కోట్లు ఇచ్చాం. నిర్వీర్యమైన ఆరోగ్యశ్రీని పునరుజ్జీవింపచేశాం.

కుప్పంలో ఆరోగ్యశ్రీ ద్వారా 17552 మందికి ఆరోగ్య సేవలు అందించాం. కుప్పంలో కొత్తగా 108 వాహనాలను అందించాం. కుప్పానికి ఏమీ చేయని చంద్రబాబు ఇక్కడ ఎమ్మెల్యేగా అర్హుడేనా?. చంద్రగిరిలో మంత్రిగా ఉంటూ పోటీ చేసిన చంద్రబాబు చిత్తుగా ఓడారు. 35 ఏళ్ల ఇక్కడ ఎమ్మెల్యేగా ఉండి కనీసం ఇల్లు కూడా కట్టుకోలేదు. కుప్పం ప్రజలు చంద్రబాబును నిలదీయాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే ఒక్క పథకమైనా ఉందా?. 14 ఏళ్లు సీఎంగా ఉండి ఏ ఒక్క ఇంటికైనా మంచి చేశారా?. మంచి చేసుంటే చంద్రబాబుకు పొత్తులెందుకు?. కాపులకు చంద్రబాబు చేసిన మంచి ఏమిటో చెప్పాలి. రంగాను హత్య చేయించింది చంద్రబాబే కదా. ఇప్పుడు వైఎస్సార్‌సీపీ తరఫున భరత్‌ను కుప్పం ఎమ్మెల్యేగా గెలిపించండి. భరత్ గెలిచిన తర్వాత మంత్రి చేస్తాం. కుప్పాన్ని ఇంకా అభివృద్ధి చేస్తాం అని అన్నారు. రెండు లక్షల మంది ప్రజలకు మంచినీరు. సాగునీరు అందించాలని మీ బిడ్డ ప్రభుత్వం కుప్పం ప్రజల కలను సాకారం చేసింది. కృష్ణా జలాల నిల్వ కోసం మరో రెండు ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టాం. అందుకోసం పరిపాలనపరమైన అనుమతులు కూడా ఇచ్చాం. కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 110 చెరువులను నింపుతాం. ఒక టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యంతో కుప్పంకు సాగు, తాగునీటి కష్టాలు తీరుస్తున్నాం. 6300 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. ఈ 35 ఏళ్ల కాలంలో కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేయలేకపోయారు. వెల్లూరు మెడికల్ కాలేజీని చిత్తూరు జిల్లాకు రాకుండా చేసింది చంద్రబాబు. కేవలం అవసరానికి వాడుకుని వదిలేసే చంద్రబాబు ఎందుకు?' అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధికారమే గంటా రాజకీయ లక్ష్యం

## ఇన్నాళ్లూ అంటీముట్టనట్లుగా వ్యవహారం

**విశాఖపట్టణం,ఫిబ్రవరి26 (వెలుతురు):** ఎపిలో తిరిగి అధికారమే లక్ష్యంగా టిడిపి యుద్ధం తరహాలో అధికార వైసిపిపై పోరాడుతోంది. వివిధ సమస్యలే కావచ్చు.. లేదా నిర్ణయాలు కావచ్చు ప్రభుత్వం తీరుపై మండి పడుతోంది. ఎక్కడిక్కడ నేతలంతా ఏకతాటిపైకి వచ్చి పోరాడుతున్నారు. వైసిపి పాలనను నిలదీస్తున్నారు. ఈ క్రమంలో ఒకప్పుడు టిడిపిలో అధికారం వెలగబెట్టి, మంత్రి పదవిని అనుభవించిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాత్రం ఆరునెలల క్రిత వరకు అంటీముట్టనట్లుగా ఉన్నారు. ఆయన వైసిపిలోకి వెళతారని ఒకసారి, జనసేనలోకి వెళతారని మరోసారి, బిజెపిలోకి కూడా వెళతారని ప్రచారం సాగింది. గతంలోనే ఆయన వైసిపిలోని వెళ్లాలని ప్లాన్ వేసుకున్నా ఎందుకనో బెడిసికొట్టింది. దీంతో అటు అధికార పార్టీలోకి వెళ్లలేక..ఇక టిడిపిలో ఇమడలేక రాజకీయ దోబూచులాడారు. వైసిపిలోకి వెళ్లాలనుకున్నా విజయసాయి అడ్డుపడడంతో వెనక్కి తగ్గారు. అలాగని టిడిపిలో చురుకుగా లేరు. మూడున్నరేళ్లుగా ఇదే ఆయన అనుసరించారు. దాదాపుగా వైసిపిలో చేరుతారనుకున్న సమయంలో ఆనాటి మంత్రి అవంతి శ్రీనివాస్ అడ్డుపుల్ల వేశారని ప్రచారం జరిగింది. మొత్తంగా అధికారం ఉంటే తప్ప నిలబడని రాజకీయ వ్యవహారాన్ని గంటా అలవర్చుకున్నారు. వైసిపిలో చేరివుంటే ఏదో ఒక పదవిని తగిలించుచుకుని చురుకుగా తిరిగే వారేమో అని రాజకీయాల్లో చర్చ సాగింది. ఇకపోతే విశ్శాఖ ఉద్యమ సమయంలో ఇచ్చిన రాజీనామాను వ్యూహాత్మకంగా స్పీకర్ సీతారామ్ ఇటీవల ఆమోదించి ఝలక్ ఇచ్చారు. ఇప్పుడేమో గంటా తనసీటు ఎక్కడ అంటూ గంటకొడుతూ బయలుదేరారు. చంద్రబాబు ఏమి హామీ ఇచ్చారో తెలియదు కానీ...భీమిలి కోసం పట్టుబడుతున్నారు. సుదీర్ఘ అనుభవం ఉన్న కాపు నేతగా గుర్తింపు ఉన్నా..రాజకీయంగా మాత్రం అధికారపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. అలాగే అధికారంలో ఉన్నా లేకపోయినా ఎప్పుడూ వార్తల్లో నిలిచేందుకు తాపత్రయ పడతారు. రాజకీయాలను తన చుట్టూ తిప్పుకోవాలనే తాపత్రయం ఆయనలో కనిపిస్తుంది. గత ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందినా , టిడిపి అధికారం కోల్పోవడంతో ఆయన రాజకీయ స్తబ్దత పాటించారు. పార్టీకి, ప్రజలకు పెద్దగా అందుబాటులో ఉండలేదు. పార్టీకోసం బహిరంగ వేదికలపైకి వచ్చిన సందర్భం లేదు. వైసిపిలోకి వెళ్లలేక పోయినా టిడిపిలో అయినా రాజకీయంగా చురుకుగా ఉండలేదు. అలాగే చంద్రబాబుతో సఖ్యత కొనసాగించలేదు. ఈ క్రమంలో చంద్రబాబుతో దూరం పెరిగిందనే ప్రచారం ఉంది. ఉత్తరాంధ్రలో పార్టీ పటిష్టత, భవిష్యత్ ప్రణాళికల కోసం చంద్రబాబు ఎమ్మెల్యేలతో ముఖాముఖీ సమావేశం అయిన సందర్భంలోనూ ...గంటా ఎక్కడా కానరాలేదు. దీంతో అసలు ఏం జరుగుతుందనే ఉత్సుకత రాజకీయ వర్గాల్లో



రేకెత్తింది. మరోవైపు అధినేతతో కనీసం ఫోన్‌లో అయినా చర్చించేందుకు రావడం లేదు. ఉత్తరాంధ్రలో కూడా టిడిపి గట్టిగా పోరాడుతున్నా ఆయన మాత్రం అంటీ ముట్టనట్లుగా వ్యవహరించారు. చాలాకాలంగా గంటా శ్రీనివాస్ పక్కపార్టీల వైపు చూస్తున్నారనే ప్రచారం సాగింది. మొదట్లో వైసీపీలో చేరేందుకు గట్టి ప్రయత్నాలు చేసినా వర్కవుట్ కాలేదు. మాజీమంత్రి అవంతి, ఎంపీ విజయసాయిరెడ్డి వంటి వారు బహిరంగ వేదికలపైనే వ్యతిరేకించారు. ఆ తర్వాత టీడీపీలోనే కొనసాగాలని నిర్ణయించుకున్న గంటా.. మధ్యలో కాస్త యాక్టివ్ రోల్ తీసుకునేందుకు ప్రయత్నించారు. క్షేత్రస్థాయిలో ఇప్పటికే రెండుపార్టీలు ఒక అవగాహనకు వవచ్చాయి. ఈ తరుణంలో గంటా ఇప్పుడు రాజకీయంగా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. తనకు కోరుకున్న భీమిలి సీటు కావాలని పట్టుబడుతున్నారు. మొత్తంగా రాజకీయంగా లబ్ది కలిగితే తప్ప కదలని స్థితిలో ఇప్పుడు గంటా శ్రీనివాసరావు ఉన్నాడన్న ప్రచరం సాగుతోంది.

# తాటాకు బుట్టల్లో లడ్డూ ప్రసాదాలు

## ప్రతిపాదనపై కదలని టిటిడి

**తిరుమల,ఫిబ్రవరి26(వెలుతురు):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలలో సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం అమలు చేసే ప్రయత్నాలు పూర్తిగా సాగడం లేదు. తిరుమలలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా టీటీడీ శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని ఇక నుంచి తాటాకు బుట్టల్లో భక్తులకు అందించే ఆలోచనలో ఉన్నట్‌ఉల ప్రకటించింది. వాతావరణ కాలుష్యాన్ని కట్టడి చేసేలా తాటాకు బుట్టలను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తామని గతేడాది చెప్పింది. తాటాకు బుట్టల వినియోగాన్ని అమల్లోకి తెస్తే.. ఓ వైపు ప్లాస్టిక్ వినియోగం తగ్గి.. పర్యవరణ పరిరక్షణ జరగడమే కాదు.. మరోవైపు హస్తకళలను ప్రోత్సహించినట్లు ఉంటుందని ప్రకటించింది. ఈ మేరకు ప్రకృతి వ్యవసాయవేత్త విజయరామ్ తాటాకులతో వివిధ సైజ్ ల్లో తయారు చేసిన బుట్టలను గతంలోనే టీటీడీ ఈవో ధర్మారెడ్డికి అందజేశారు. ఈ తాటాకు బుట్టలను త్వరలోనే లడ్డు కౌంటర్లల్లో వాడకంలోకి తీసుకురానున్నామని ఇవో ధర్మారెడ్డి చెప్పారు. ఈ సమయంలో తాటాకు బుట్టల వినియోగం సాధ్యాలతోపాటు లడ్డు ప్రసాదాలను తీసుకెళ్లే భక్తులకు తాటాకు బుట్టలు ఎంతమేర ఉపయోగకరంగా ఉంటాయన్న దానిపై టీటీడీ అధ్యయనం చేయనుట్లు చెప్పింది. ఇప్పటికే తిరుమల క్షేత్రంలో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లతో పాటు ప్లాస్టిక్ కవర్లలో పూజా సామగ్రిని ఆలయాల్లోకి అనుమతించడం లేదు. అంతేకాదు ఆలయానికి అనుబంధంగా ఉండే షాపుల్లో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల అమ్మకాలను ఇప్పటికే నిషేధించడమే కాదు.. ఆలయాల్లో ప్రసాదాల పంపిణీలోనూ చిన్నచిన్న ప్లాస్టిక్ వినియోగాన్ని బ్యాన్ చేశారు. ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ బదులు గాజు సీసాలను వినియోగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సంప్రదాయ వృత్తుల ప్రోత్సాహంతో పాటు ప్రకృతి పరిరక్షణ కోసం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుందని అంతా ఆనందించారు. ప్రకృతి వ్యవసాయవేత్త విజయరామ్ సహకారంతో తాటాకు బుట్టలను తిరుమల లడ్డూ విక్రయ కేంద్రంలో భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు టీటీడీ సత్వర చర్యలు చేపట్టాలని భక్తులు కోరుకుంటున్నారు. ఈ మేరకు పలు రకాల బుట్టలను ఈవో ధర్మారెడ్డి పరిశీలించారు. ఈ నిర్ణయంతో తాటి చెట్లను పెంచే వారికి ఆదాయం, తాటాకు బుట్టలను తయారు చేసే వారికి చేయూత అందుతుందని టీటీడీ భావిస్తోంది. ఈ సమయంలో తాటాకు బుట్టల వినియోగం సాధ్యాలతో పాటు లడ్డు ప్రసాదాలను తీసుకెళ్లే భక్తులకు తాటాకు బుట్టలు ఎంతమేర ఉపయోగకరంగా ఉంటాయన్న దానిపై టీటీడీ అధ్యయనం చేసి త్వరగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com